అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 04 ఫిబ్రవరి 2023



## పురాతన బావిని పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ- భువనగిరి



భువనగిరి పట్టణం ఎనిమిదవ వార్డు మసీదులోని పురాతన బావిని శుక్రవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు. బావిలోని నీటిని తీసివేయాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు. అనంతరం సమీకృత మార్కెట్ పరిశీలించి ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ డంపింగ్ యార్డు పరిశీలించి బయో మైనింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. వారం లోపు పనులు ప్రారంభం కావాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

రెండు బైకులు ఎదురుదురుగా ఢీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని ఆరెగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆరెగూడెం గ్రామానికి చెందిన గంగనబోయిన ఐలయ్య తండ్రి నర్సింహా (40) బైక్ పై గ్రామం నుండి జాతీయ రహదారిపై వెళ్తున్నాడు. జాతీయ రహదారి నుండి ఆరెగూడెం గ్రామానికి వెళ్తున్న మరో బైక్ ఎదురుగా వచ్చి ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో అయిలయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై సైదులు తెలిపారు.

# ధరణి...కష్టాలు

- ఆన్‌లైన్‌లో తప్పిదాలు...
- ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు
- పరిష్కారానికి కుస్తీ పడుతున్న అధికారులు
- నిలిచిపోయిన రెవెన్యూ సేవలు

**భూముల వివరాలు పారదర్శకంగా ఉండాలని ధరణి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాల కారణంగా ఆన్‌లైన్‌లో తప్పులుగా నమోదు కావడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధరణి వెబ్‌సైట్ ముందు పట్ట భూముల్లో ప్రభుత్వ భూమి ఉందని, కాలువలు వెళ్లాయని, వివాదాల్లో, కోర్టు కేసులు ఉన్న వాటిని కొన్ని సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో పార్ట్-బీ కింద చేర్చారు. వ్యవసాయ భూములు నాలా కన్వెన్షన్ కింద పడిపోతే, మిస్సింగ్ సర్వే నెంబర్లు ఉన్న, విస్తీర్ణంలో తేడా ఉన్న వాటిని కూడా నిషేధిత జాబితాలో చేర్చారు. వీటిని సరి చేసుకునేందుకు టీఎం 33 కింద దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో ఆ భూములు కొనుగోలు అమ్మకాలు జరగకుండా నిషేధిత జాబితాలో ఉండిపోయాయి. ఎక్కడో ఒకచోట ప్రభుత్వ భూమి, కాలువలు ఉంటే ఆ సర్వే నెంబర్ మొత్తాన్ని నిషేధితగా చూపించడంతో ఎక్కువ మంది రైతులపై ఆ ప్రభావం పడింది. అప్పటినుంచి రైతులు తప్పులను సరిదిద్దాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్నారు.**

నవతెలంగాణ -మిర్యాలగూడ

గతంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసిన వెంటనే వీఆర్ఓ, ఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదికను ఎమ్మార్వోకు అందించగా ఆ వెంటనే ఆర్డీఓ, కలెక్టర్ నివేదిక ఆధారంగా రికార్డులో సరి చేసేవారు. కానీ ధరణి వెబ్ సైట్‌లో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు ఆన్‌లైన్‌లో గ్రీవెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకుంటారు. దాని ఆధారంగా రెవెన్యూ అధికారులు నివేదిక తయారుచేసి తహసీల్దార్, ఆర్డీవో ద్వారా కలెక్టర్ లాగిన్‌కు పంపించేవారు. అక్కడి నుండి నేరుగా సీసీఎల్‌కు వెళ్లగానే కలెక్టర్ లాగిన్‌లో దానిని అప్రూవల్ చేసేవారు. దీనికోసం 15 నుంచి నెలరోజుల సమయం పడుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా దానిని నెలలు, సంవత్సరాలు తరబడి పెండింగ్లో ఉంచుతున్నారు. దీంతో కార్యాలయాల చుట్టూ అన్నదాతలు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వేలల్లో దరఖాస్తులు...కుస్తీ పడుతున్న అధికారులు**

.నిషేధిత జాబితాలో ఉన్న, భూముల సవరణ కింద ఉన్న పేర్ల మార్పిడిలో జరిగిన తప్పిదాలను సవరించాలని వేలాల్లో దరఖాస్తులు వచ్చాయి. భూములు కొనుగోలు అమ్మకాలు చేసేందుకు ఆన్‌లైన్ వద్దకు వెళ్లినప్పుడు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నట్టు రైతులు గుర్తిస్తున్నారు. దీంతో జరిగిన తప్పిదాలను సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నెలల తరబడి కాలయాపన జరుగుతుంది. కొన్ని ఏండ్లుగా ఈ సమస్య తీవ్రతరమవుతుండడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి రావడంతో ఆ జాబితాలో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో పరిష్కరించినవి కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో కేవలం నల్లగొండ జిల్లాలోని ఎనిమిది వేలపైగా ఉన్నాయని జిల్లా అధికారులు పేర్కొన్నారు. వాటి పరిష్కారానికి సమయం పడుతుండడంతో అలా కాకుండా ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలలో కలెక్టరేట్ల వద్ద తాసీల్దారులు, ఆర్ఐలు, సిబ్బంది ఒక దగ్గర కూర్చుని ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తున్నారు. రోజుకు వెయ్యి దరఖాస్తులపైగా పరిష్కారం అవుతున్నాయని జిల్లా అధికారి ఒకరు నవతెలంగాణకు తెలిపారు. మరో వారం రోజుల్లో ధరణి స మ స్య ల నీ్న పరిష్కారం చే స్తా మ ని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు కలెక్టరేట్ల వద్ద కుస్తీలు పడుతున్నారు.

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామ పరిధిలో 80 సర్వే నెంబర్లు 110 ఎకరాల భూమి సుమారు 60 సంవత్సరాల నుండి పేద రైతులు సాగు చేసుకుంటున్నారు ..ప్రభుత్వం ఇచ్చి రైతులకుపట్టాదారి పాసుబుక్కు ఇప్పటికి ఇవ్వలేదు. రైతులకు వెంటనే పాసుబుక్కులు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేకసార్లు ఉద్యమాలు చేపట్టారు .అయినా అధికారులు మాత్రం రైతులకు పట్టదాని పాసుబుక్కులు.ఇవ్వడం లేదు. చింతపల్లి మండలంలోని నేల్వలపల్లి గ్రామానికి చెందిన అంగిరేకుల నాగభూషణ్ మాజీ సర్పంచ్ తనకున్న 20 ఎకరాల భూమి ధరణి వచ్చిన తర్వాత తన భూమి సెమీ అర్బన్ అనే ఆప్షన్ లో పడిందని, ఎన్నోసార్లు సీసీఎల్ఏ కు వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. రామన్నపేట మండలంలో అసైన్మెంట్ భూములలో పట్టాదారు చనిపోతే వారి వారసులకు పౌతి చేయాల్సి ఉండగా కొన్ని సమస్యలు ఏర్పడుతున్నాయి. కొందరికి పౌతి కావడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ఇదే సమస్య నెలకొంది.

**గోప్యంగా ఉంచుతున్న ధరణి వివరాలు**


ధరణి వివరాలను అధికారులు గత కొంతకాలంగా గోప్యంగా ఉంచుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోగా వాటిని పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ దరఖాస్తులు వేల సంఖ్యలో చేరుకోవడంతో వాటిని పరిష్కరించేందుకు కుస్తీలు పడుతున్నారు. ఇప్పుడు వరకు జిల్లాలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...వాటిలో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు...ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే విషయానికి సమాధానం చెప్పకుండా అధికారులు దాటవేస్తున్నారు. మండలాల వారిగా నేరుగా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు వస్తాయని, వాటి వివరాలు మా దగ్గర లేవంటూ ఎవరిని అడిగిన ఇదే సమాధానం చెబుతున్నారు. పార్ట్ బీ, టీఎం 33 కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయో వివరాలు కూడా అందించడం లేదు. గోప్యంగానే దరఖాస్తులను పరిశీలిస్తూ పరిష్కరిస్తున్నారు.

**నిలిచిపోయిన రెవెన్యూ సేవలు...**

ధరణి దరఖాస్తులు పరిష్కరించేందుకు అధికారులంతా జిల్లా కేంద్రానికి వెళుతుండడంతో మండల కేంద్రాల్లో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ సేవలు నిలిచిపోయాయి. ప్రధానమైన తాసీల్దార్లు, ఆర్ఐ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో సర్టిఫికెట్లు సేవలు కోసం వచ్చే దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆయా కేటగిరీలలో ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేయడంతో వాటికి అవసరమైన సర్టిఫికెట్ల కోసం నిరుద్యోగులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గత వారం రోజులుగా అధికారులు లేకపోవడంతో దరఖాస్తుదారులు వచ్చి వెళ్ళిపోతున్నారు. ఒకవేళ అధికారులు లేకపోవడంతో మిగిలిన అధికారులు కూడా విధులకు డుమ్మా కొడుతున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయాలు గతవారం రోజులుగా బోసిపోతున్నాయి.

**పౌతి చేసుకోవడం వీలు కావడం లేదు**

**శిరంశెట్టి వెంకటేశ్వర్లు-కుచిపూడి గ్రామం, కోదాడ**



పాత రికార్డులలో పేరు ఉండి పట్టాదారు చనిపోతే వారి పేరు ధరణిలో నమోదులేనట్టయితే ఆ పట్టాదారు వారసులు ఆ భూమిని పౌతి చేసుకోవడం వీలుకావడం లేదు.అంతేకాకుండా ప్రభుత్వభూమి పట్టా కలిగి ఉన్న పట్టాదారులు ఆ భూమిని తనఖా, రిజిస్ట్రేషన్ చేయుటకు వీలు కావడం లేదు.అధికారులు స్పందించి ధరణిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.

**పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు**

**కొలుగూరి రఘుపతి, మర్రిగూడ**



మండలంలో ధరణి రిజిస్ట్రేషన్ తో ఖర్చులు విపరీతంగా వస్తున్నాయి. బై నెంబర్స్ తో రిజిస్ట్రేషన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ధరణికి ముందు రిజిస్ట్రేషన్ అయినా భూమి వివరాలను ఇవ్వటానికి అధికారుల ఆసక్తి చూపటం లేదు. కొత్త వారి పేరు మీద రిజిస్ట్రేషన్ అయినా కూడా పాత వారి పేరు మీదనే చూపిస్తున్న భూ సంబంధించిన వివరాలు.

**నెలలతరబడి తిరుగుతున్నా -రైతు సైదులు చింతపల్లి,మిర్యాలగూడ**

నాకు 20గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఆ హూమిని నా కొడుకు పేరుమీద మార్చేందుకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లగా నా భూమి సర్వే నెంబర్ నిషేధిత జాబితాలో ఉన్నట్టు తెలిసింది. అసైన్డ్ భూమిగా నమోదయి ఉంది. నిషేధిత జాబితా నుండి నా భూమిని తొలగించాలని నాలుగు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నా. తహసీల్దార్‌కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడంలేదు.

## యాదాద్రి సన్నిధిలో గవర్నర్

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో కొండపైకి చేరుకున్న గవర్నర్ కు కలెక్టర్ పమేలా సత్పతి స్వాగతం పలుకగా , పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆలయ ముఖ మండపం వద్ద అర్చకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయంలో దర్శన అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం జరిపి స్వామివారి ప్రసాదాలను జ్ఞాపకం అందజేశారు. గవర్నర్ పర్యటన దృష్ట్యా ఉదయం నుండే పట్టణంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భూపాల్ రెడ్డి, ఇన్‌చార్జి ఈఓ రామకృష్ణారావు, అదనపు ఈవో భాస్కర్ ,ఏఈవోలు గజ్వేల్ రమేష్ బాబు ,అర్చకులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం

# 12 నుండి 28వ తేదీ వరకు పాదయాత్ర

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ - భువనగిరి

ఏండ్ల తరబడిగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనగామ జిల్లా పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ టీచర్ భవనంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా విస్తృత సమావేశం బందెల బిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. గ్రామపంచాయతీ కార్మికులుగా గ్రామాల్లో ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా, కార్మిక చట్టాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా జీవో 60 అమలు చేసి కార్మికులకు ఇచ్చే 15000 ఇన్సూరెన్స్ పథకం ఎస్‌కేడి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని గ్రామపంచాయతీ కార్మికులకు అందరికీ ఇండ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న పాదయాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, సియిటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దాసరి పాండు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్. గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ. మాంద్ర శీను, మంద యాదగిరి, మైసయ్య, రాము, సలీం, ఐలయ్య మనమ్మ స్వామి, శ్రీశైలం, పరమేశు , శంకర్, పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను హరించాలనే వారి పట్ల

# అధికారులు కఠినంగా వ్యవహరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ -మోత్కూర్



బాధ్యతాయుతంగా సమాజంలో ఉన్న సమస్యలను నిర్భయంగా ప్రజల ముందుంచుతున్న పత్రికా ప్రతినిధులపై దాడులు చేసి పత్రికా స్వేచ్ఛ హరించే వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలని, దాడికి పాల్పడిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మోత్కూరు లో శుక్రవారం మోత్కూర్ లో రిపోర్టర్ యాదగిరి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోపణలు వచ్చిన ప్రజా ప్రతినిధులు తమ నిజాయితీని ప్రజల ముందు నిరూపించుకోవాలన్నారు. ఏవైనా ఆరోపణలు వస్తే పత్రికా ముఖంగా ఖండించాలే తప్ప పత్రికా ప్రతినిధుల ఇండ్ల పై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని, దాడికి ప్రేరేపించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు పాల్గొన్నారు.

**జర్నలిస్టులను వేధించడం హేయమైన చర్య**

మోత్కూర్ నవతెలంగాణ రిపోర్టర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ లో వారు దాడికి గురైన రిపోర్టర్ యాదగిరిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తెస్తున్న పత్రికా ప్రతినిధి పై దాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఆరోపణలను ప్రజాస్వామ్య యుతంగా ఖండిచాలి తప్ప ఇంటిపై దాడికి పాల్పడి భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు పునావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని**



మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన రిపోర్టర్ యాదగిరిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 సంఘం మండల నాయకులు మోత్కూరు తహసీల్దార్ షేక్ అహ్మద్ కు వినతి పత్రాన్ని అందించారు. జర్నలిస్టు పై దాడి చేయడం హేయమైన చర్య అని, జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ -143 నాయకులు శ్రీహరి, ప్రదీప్, వెంకటేష్, ఇర్ఫాన్, రాములు, రమేష్, విష్ణు, యాదగిరి, రాజు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -మోతే

బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్లగూడెం రామదాసు ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చెందిన మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి తో పాటు కొంతమంది ఆ పార్టీనాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి పార్టీ లోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బీఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందన్నారు. దేశ ప్రజల ఆకాంక్షల కు ఆమోదయోగ్యంగా పరిపాలన చేయడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. దేశంలో రాజకీయ ప్రలోభాలు లేని రాష్ట్రమంటే తెలంగాణ ఏ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కట్టడి చేయడంలో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందన్నారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చేవా చచ్చిన మాదిరిగా ఉందన్నారు. ప్రధానమంత్రి మోడీ ఏజెంటుగా రాహుల్ గాంధీ మారడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్రంలో రైతు బంధువు దళిత బంధువు, కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ పథకాలు అమలు చేస్తూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలన శ్రీరామరక్షాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఫలాలను గమనించిన దేశ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్ చేసే యజ్ఞంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో మోతే మండలం ఒకప్పుడు ఎడారిగా ఉండేదని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గోదావరి జలాలతో పంట పొలాలు సస్యశ్యామలముగా మారాయని సంతోషం వ్యక్తం చేశారు .మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గం తో పాటు కోదాడ నియోజకవర్గం తన సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద ప్రజల ఆకాంక్ష మేరకు బస్ షెల్టర్ నిర్మాణానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రయాణికుల ఆకాంక్ష మేరకు చాలా గ్రామాలలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి పండరి ,మాజీ సర్పంచులు పిల్లల మరి శంకరయ్య సుంచు యాకూబ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుంచు మహేందర్ ,నాయకులు సురేష్ ,వెంకటేష్, జోగయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ -చివ్వేంల

శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్



ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం పెద్ద గట్టు జాతర ప్రదేశాలన్ను కలెక్టర్ ఎస్పీ రాజేంద్రప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం గట్టు వద్ద సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు వచ్చు భక్తులకు ముఖ్యంగా తాగునీరు, శానిటేషన్ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. శ్రీ లింగమంతుల స్వామి దేవాలయాలకు వచ్చు ప్రాంతాలు చుట్టు ఫ్లవర్ డెకరేషన్, ప్లాంటేషన్ చేయాలని, దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని పేర్కొన్నారు. జాతరకు విధులు నిర్వహించే దేవస్థాన సిబ్బంది వివరాలను ఈవో కుశలయ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలీసు బందోబస్తు వివరాలను, పార్కింగ్ వివరాలు జాతర సమయంలో ట్రాఫిక్ మళ్లింపు వివరాలను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ వివరించారు. జాతర సందర్భంగా 5, 6 తేదీలకు సూర్యాపేటలోని పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటించారు. అన్ని పార్కింగ్ స్థలాలలో తాత్కాలిక టాయిలెట్స్ , త్రాగునీరు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. నాలుగు పార్కింగ్ స్థలాలో 4 గురు సానిటరీ ఇన్స్పెక్టర్ విధులు కేటాయించాలని నిరంతరం పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోడి సైదులు యాదవ్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, డిఎస్పి నాగభూషణం, డీఆర్‌డీఓపీడీ కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అధికారి మాధవరెడ్డి ,సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ యాదయ్య, రోడ్డు భవనాల అధికారి యాకుబ్, మిషన్ భగీరథ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు ,అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా పులి సైదులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి నూతన తాసీల్దార్‌గా పులి సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పులి సైదులు గట్టుప్పల్ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. వీరికి సిబ్బంది స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మునుగోడు ఉపఎన్నికల నిమిత్తం మర్రిగూడకు బదిలీపై వెళ్లగా అప్పటినుంచి నేటి వరకు డిప్యూటీ తాసీల్దార్ మురళీమోహన్ అదనపు తాసీల్దార్ బాధ్యతలను కొనసాగిస్తూవచ్చారు.



## దరఖాస్తుల గడువు పొడగింపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2022 -23కు సంబంధించి బీసీ, ఈ బీసీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 31వ తేదీ వరకు గడువుపు పొడిగించినట్టు బీసీ సంక్షేమ శాఖ అధికారిని పుష్పలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుమెట్రిక్ చదువుతున్న రెన్యువల్, నూతన విద్యార్థులు telanganaepass. Cgg. Gov. In ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌లు, యాజమాన్య ప్రతినిధులు, ఈ పాస్ వెబ్సైట్ లో విద్యార్థుల వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని ధర్నా

ప్రధనవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక



నకిరేకల్

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడారు. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం మూడు లక్షలు ఇస్తామని చేసిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం కోసం రూ. 3 నుండి రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, లగిశెట్టి శ్రీనివాస్, పుట్ట సత్తయ్య, అదిరాల దుర్గారావు, బహు రోజు ఇందిర, నాగమణి, శశికళ, గింజల లక్ష్మి, పాలడుగు పరమేశ్, ఎరుకల అంజయ్య, వంటపాక కృష్ణ, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, తుమ్మల వెంకటయ్య, మర్రి ఎల్లయ్య, బండి మీది ఎల్లయ్య పాల్గొన్నారు.

**మునుగోడు** : సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న నిరుపేదలందరికీ ప్రభుత్వం ఐదు



మునుగోడు

లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 3 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పడం సరికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నిరుపేదలందరికీ ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి, నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, రైతు సంఘం నాయకులు సాగర్ల మల్లేష్, వడ్లమూడి హనుమయ్య, సీహెచ్.వీరమల్లు, నారబోయిన నరసింహ, బొందు అంజయ్య, మాజీ సర్పంచ్ సింగపంగా గౌరయ్య, బోడిసే సత్తయ్య, బొందు ముత్యాలు, సీహెచ్ .రజిత, ఇరగదిండ్ల ఇద్దయ్యా, పగిళ్ల సైదులు, జీడిమెట్ల సైదులు తదితరులున్నారు.

**చండూర్** : ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూ చండూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నానిర్వహించి, డిప్యూటీ తహసిల్దార్ గణేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సీఐటీయూ జిల్లా నాయకులు చిట్టిమల్ల లింగయ్య, నాయకులు పాశం లింగయ్య మున్సిపల్ అధ్యక్షులు ఏ.చిన్న వెంకన్న, మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం, ప్రజా సంఘాల నాయకులు నారపాక శంకరయ్య, బొందు సైదులు, నారపాక నరసింహ, జెర్రిపోతుల లింగమ్మ, సైదమ్మ, కలమ్మ, మనోహర, తదితరులు పాల్గొన్నారు.

**గట్టుప్పల్‌లో....**

నిరుపేదలకు ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ గట్టుప్పల్ మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం ముట్టడి చేశారు. ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసీల్దార్ ఎండీ.హుస్సేన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య మాట్లాడారు. ఈ



నల్లగొండ రూరల్

కార్యక్రమంలో సీపీఐ(ఎం) గట్టుపల్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లేశం, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, కాకునూరి నాగేష్, దోటిశేఖర్, అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, ఖమ్మం రాములు, ఎండీ. రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ రూరల్** : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆవాజ్, కేవీపీఎస్, ఐద్వా, జిల్లా కార్యదర్శిలు సయ్యద్ హాశమ్, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, దండంపల్లి సరోజ, గుండాల నరేష్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ మండల తాసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డికి వినతిపత్రం



చండూర్

అందజేశారు. ధర్నా అనంతరం జరిగిన సభలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇండ్లుగాని, ఇండ్ల స్థలంగాని ఇవ్వకుండా మాటలతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా, పంపిణీ చేయకుండా వదిలి వేయడంతో శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణానికి జీవనోపాధి కోసం వేలాదిమంది వలసలు వచ్చి అద్దె ఇండ్లలో ఉంటూ చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్న పట్టణ పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేసి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణనికి ఐదు లక్షల ఆర్థిక సహకారం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 9న ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహా ధర్నాకు ఇల్లు లేని పేదలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం జరిగిన సభకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షత వహించన ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, ఆవాజ్, వృత్తి సంఘాల నాయకులు భూతం అరుణకుమారి, పాలాది కార్తీక్, రుద్రాక్ష యాదయ్య,సలివోజు సైదాచారి, కొండ వెంకన్న, పోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్, రుద్రాక్షి శేఖర్, అన్నాభిమోజు పద్మ, దండెంపల్లి యాదయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల టౌన్** : అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహసిల్దార్ కార్యాలయం



గట్టుప్పల్‌లో

ముందు శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా, సీఐటీయూ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. చిట్యాల గుండ్రాంపల్లి గ్రామాల్లో పూర్తయిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. మండలంలోని నేరడ, ఉరుమడ్ల, వట్టిమర్తి, చిన్నకాపర్తి, తాళ్ల వెల్లంల గ్రామాలలో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో ఇండ్ల పట్టాలు చేసి పేదలకు అందజేయాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న పేద కుటుంబాల వారికి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకపోతే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట సరోజ, నారబోయిన శ్రీనివాస్, మెట్టు నరసింహ, కల్లూరి కుమారస్వామి, లోడె విష్ణుమూర్తి, జోగు లక్ష్మయ్య, పంది నరేష్, పాల లక్ష్మయ్య,



చిట్యాలటౌన్

కోనేటి యాదయ్య, యల్లం వీరయ్య శ్రీనివాస్, శ్రీదేవి, నాగమ్మ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి** : ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకి గృహ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని శుక్రవారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసిల్దార్ చిలుకూరి లాల్



పెద్ద అడిశర్లపల్లి

బహదూర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న నిరుపేదలందరికీ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం మండల నాయకులు పగిళ్ల యాదయ్య సీఐటీయూ నాయకులు గాదెపాక మరియమ్మ, ఏదుల్ల వెంకట్, ఈరమ్మ



నాంపల్లి

సులోచన, లక్ష్మమ్మ, రమణమ్మ, పార్వతమ్మ మహేశ్వరం అనిల్, కామిశెట్టి శ్రీకాంత్, జిల్లాల మహేష్, ఆనంద్, మద్దెల గీత, కాశీమల్ల రజిత, బీ.వనజ తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద అడిశర్లపల్లి** : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్ష లు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసీల్దార్ ధ్రువ కుమారుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ



మర్రిగూడ

కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు మండల రాజశేఖర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ధర్మపురం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ** :ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఉన్న నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన 3 లక్షలకు బదులుగా ఐదు లక్షల రూపాయలు చెల్లించి పేదవారి



దేవరకొండ

సొంతింటి కలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్‌కు వినత పత్రాన్ని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, సీఐటీయూ మండల ఉపాధ్యక్షురాలు పెరమండ్ల మంజుల, అమరబాద్ సునీత, ఊరుపక్క వెంకటయ్య, ఎడ్ల నరసింహ, రాధిక, రాఘవేంద్ర, గిరి, చిన్న యాదమ్మ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ** : పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ రెండు పడకల గదుల, ఇంటి స్థలాలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలం కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు బిజిలి లింగయ్య ఎండీ. రహీం, మైనం నరసింహ, శివలింగం, వసుకుల వెంకటమ్మ, భారతమ్మ, లావణ్య, లక్ష్మమ్మ ముత్తమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగా వెంకటేష్, రాహుల్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో... కరెంట్ బిల్లులు..!

- వినియోదారులకు ఇవ్వని డిమాండ్ నోటీసులు
- బలవంతపు వసూలకు చర్యలు
- ఆందోళన చెందుతున్న వినియోగదారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటికి ఒక మీటర్ ఉంటుంది... ఆ మీటర్ ఇంటి బయట ఉంటుంది... ప్రతి నెల ఒకటో తేదీ నుండి 5వ తేదీలోపు కరెంటు డిపార్ట్మెంట్ వారు వచ్చి రీడింగ్ తీసి బిల్లు చేతికి ఇచ్చి వెళ్తారు. ఆ బిల్లు ఎంత చెల్లించాలో... ఎప్పటి వరకు చెల్లించాలో వివరాలు ఉంటాయి. దాని ఆధారంగా వినియోగదారుడు ప్రతినెల బిల్లులు చెల్లిస్తూ ఉంటాడు. కానీ డిమాండ్ నోటీసు ఇవ్వకుండానే వేలాది రూపాయలు బిల్లులు మీరు కట్టాల్సిందని, వెంటనే కట్టాలంటూ కరెంటు అధికారులు వినియోగదారులపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రతినెల వచ్చే మాదిరిగా కాకుండా గతంలో మీరు వాడుకున్న కరెంటుకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతూ వెంటనే చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలో కొంతమందికే వేలాది రూపాయల అదనపు బిల్లులు చెల్లించాలని ఆదేశిస్తుడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

**గ్రామాల్లో కొందరికి ఈ అదనపు బిల్లులు**

మిర్యాలగూడ వేమనపల్లి దామరచర్ల మండలాల్లో కొన్ని గ్రామాలలో వినియోగదారులకు అదనపు కరెంటు బిల్లులు వేస్తున్నారు. మిర్యాలగూడ మండలంలోని గూడూరు, గూడూరు క్యాంపు, బోటియ నాయక్, తండా, తుంగపాడు, లావుడి తండా, వేములపల్లి మండలంలోని బుగ్గ బాయ్ గూడెం కొన్ని గ్రామాల్లో వెలుగు చూసింది. ఆయా గ్రామాల్లో 20 నుంచి 30 మందికి ఈ అదనపు కరెంట్ బిల్లులు వచ్చాయని చెబుతున్నారు. కరెంటు సిబ్బంది వారి ఇండ్ల వద్దకు వెళ్లి మీ కరెంటు బిల్లులో బకాయి వేల రూపాయలలో ఉందని, వెంటనే ఆఫీస్‌కి వెళ్లి చెల్లించాలని ఆదేశిస్తున్నారు. ఆ అదనపు కరెంట్ బిల్లుల డిమాండ్ నోటీస్ ఇవ్వకుండానే బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒక్కొక్కరికి పదివేల నుంచి మొదలుకొని లక్షల రూపాయల వరకు అదనపు కరెంటు బిల్లులు బకాయి ఉన్నాయని అధికారులు తెలుపుతున్నారు. అంత బిల్లు మాకెందుకు వస్తుందని... అంత వాడకం మేము ఎప్పుడూ చేయలేదని వినియోదారులు మొత్తుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఆయా గ్రామాలలో వందలాదిమంది వినియోగదారులకు ఈ అదనపు కరెంటు బకాయిలు పేరిట కరెంట్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి దృష్టికి తీసుకురాగా శుక్రవారం ఆయన ఆయా గ్రామాలలో పర్యటించి వివరాలు సేకరించారు. కరెంటు అధికారులతో మాట్లాడి వినియోగదారులపై భారం మోపడం కరెక్టు కాదని హెచ్చరించారు. బలవంతపు వసూళ్లకు పాల్పడితే బలమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

**ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు బానోతు శంకర్**



మిర్యాలగూడ మండలంలోని బోటియ నాయక్ తండకు చెందిన కరెంటు వినియోగదారుడు. ఇతని ఇంట్లోనే కిరాణా షాప్ నడుపుతున్నాడు. ఆ షాపులో ఒక ట్యూబ్ లైట్ ఒక ఫ్యాను ఒక ఫ్రిడ్జ్ మాత్రమే ఉంది. ప్రతి నెల వాడకాన్ని బట్టి 400 నుంచి 600 రూపాయలు బిల్లు వచ్చేది. ఈ నెలలో కూడా అంతే వచ్చింది. కానీ దానితోపాటు ఇతను 1.07 లక్షలు కరెంట్ బిల్లు బాకీ ఉందని, ఇందులో సగమైన కట్టాలని కరెంట్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ఈ అదనపు బిల్లుకు సంబంధించి ఎలాంటి డిమాండ్ నోటీసు ఇవ్వకుండా కరెంట్ ఆఫీస్‌లో చెల్లించాలని రోజు ఒత్తిడి చేస్తున్నారు.

**ఇతని పేరు రమావత్ బిఖ్య**



బోటియా నాయక్ తండా, రెండు రూముల స్లాపల్లో ప్రతి నెల కరెంటు బిల్లు 150 నుంచి 200 రూపాయలు మాత్రమే వచ్చేది. ఇతను ఇంట్లో ఫ్యాను ట్యూబ్ లేటు ఫ్రిడ్జ్ మాత్రమే ఉన్నది. ఈ నెలలో నెలవారి బిల్లుతోపాటు అధికంగా 32 వేల రూపాయలు కరెంటు బిల్లు బకాయి ఉందని అధికారులు చెప్పారు. దీనికి సంబంధించిన ఎలాంటి డిమాండ్ నోటీస్ ఇవ్వలేదు. వెంటనే పెండింగ్ బిల్లు చెల్లించాలి లేకపోతే కరెంటు కట్ చేస్తామంటూ కరెంట్ అధికారులు బెదిరిస్తున్నారు.

**గతంలో తక్కువ రీడింగ్ చేశాము...**
**బకాయి రీడింగ్ దే ఈ అదనపు కరెంటు బిల్లు**
**కిసాన్ లాల్ (కరెంటు రూరల్ ఏఈ)**

ఆయా గ్రామాలలో గతంలో రీడింగ్ తీసేటప్పుడు ఆ ఇండ్లకు తాళం వేసి ఉండడం వల్ల మినిమం బిల్లులు వేశాము. సిబ్బంది నిర్లక్ష్యంగా కొంతమంది రీడింగ్ తీయలేదు. అలాంటి వాటికి ఆ నెలలో కాల్చిన కరెంటు రీడింగ్ ఆధారంగా, ఇప్పుడు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సూచిస్తున్నాం. వాటికి ఎలాంటి డిమాండ్ నోటీసులు ఉండవు. ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్నవారికి వాయిదా పద్ధతిలో చెల్లించాలని అవకాశం కల్పిస్తున్నాం. 10000 లోపు ఉన్నవారు వెంటనే చెల్లించాలని చెబుతున్నాం.

## అదనపు కరెంటు చార్జీలన్నీ రద్దు చేయాలి..

**వసూలుకు ఒత్తిడి చేస్తే ఉద్యమాలు చేస్తాం**
**విలేకరుల సమావేశంలో జూలకంటి**

పెండింగ్ కరెంట్ చార్జీలను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకట రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బోటియా నాయక్ తండలో సందర్శించి కరెంటు వినియోగదారులతో మాట్లాడారు. అనంతరం స్థానిక సీపీఐ(ఎం)



కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా గతంలో రీడింగ్ తీయలేదని సాకు చూపి వేలాది రూపాయలు అదరపు కరెంటు చార్జీలు వేయడం సరైనది కాదన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కొన్ని గ్రామాలలో పెండింగ్ కరెంటు చార్జీలు చెల్లించాలని కరెంట్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. వాడుకున్న కరెంటుకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తున్న కరెంట్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పడం దారుణమన్నారు. పైగా వినియోగదారులపై వేలాది రూపాయలు చార్జీలు మోపారని వాటిని రద్దు చేసుకోవాలన్నారు. దివాన్ నోటీస్ లేవకుండానే చార్జీలు చెల్లించాలని సూచించడం విడ్డూరంగా ఉందని చెప్పారు. సిబ్బంది అధికారులు చేసిన తప్పులకు వినియోగదారులు ఎలా బాధ్యత వహిస్తారని పేర్కొన్నారు. అదరపు చార్జీలు వినియోగదారులు ఎట్టి పరిస్థితిలో చెల్లించాలని వారిపై ఒత్తిడి తీసుకొస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి రవి నాయక్, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, రేమిడల పరుశురాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, హాసిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ



గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న పాలకుర్తి నుండి 28 హైదరాబాద్ వరకు పల్లె నుండి పట్నం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్ర పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, పన్నుల వసూలు, అనేక రకాల పనులు చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండా రూ.8,500 వేతనంతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వివిధ కేటగిరీలుగా ఉన్న ఉద్యోగులను జీవో నెంబర్ 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని తెచ్చి కార్మికులను అనేక వేధింపులు గురి చేస్తూ పనిగంటలు సెలవులు లేకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అనేక ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ పరిమెంట్ చేయాలనే డిమాండ్ చేశారు. జిల్లాలో కార్మికులను సర్పంచులు, కార్యదర్శులు వేధింపులకు గురి చేస్తున్నారని, పంచాయితీతో సంబంధంలేని నర్సరీ ఇతర పనులు చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీపీఓ ఇచ్చిన సర్క్యులర్ ఆధారంగా అందరికీ పోస్టల్ బీమా అమలు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం17 రోజులపాటు 300 కిలోమీటర్లు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జీపీ కార్మికుల పాదయాత్రకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నాయకత్వం వహిస్తారని తెలిపారు. వీరితోపాటు మరో ఆరుగురు నడుస్తున్న ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్‌కుమార్, నాయకులు ఇరిగి ఎల్లేష్, బోగిరి సైదులు, మైనం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో రూ.5వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2023-24 బడ్జెట్‌లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి చౌగాని సీతారాములు, కొండ వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. సెంటు భూమి కూడా లేకుండా వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న వారు లక్షలాది మంది ఉన్నారని తెలిపారు. ప్రమాదమని తెలిసి కూడా బ్రతుకుతెరువు కోసం వృత్తిని చేస్తున్నారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 550 మంది ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడ్డారు. వీరిలో 90 మంది చనిపోయి 460 మంది వికలాంగులయ్యారని, ఇంత ప్రమాదాలు ఏ వృత్తిలో లేవన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గీత కార్మికులకు ఎలాంటి రుణ సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు 100 కోట్లు కేటాయించామని చెప్పారు. ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. సభ్యులందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు ఇచ్చి వృత్తికి ఉపయోగపడే విధంగా ద్విచక్ర వాహనాలు అందజేయాలని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి సొసైటీలకు భూమి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, గీతా కార్మికులు యాదయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శనివారం 04 ఫిబ్రవరి 2023



## పేదలకు వరంలాంటిది సీఎం రిలీఫ్ ఫండ్

**నవతెలంగాణ-నాగారం**



పేద ప్రజలకు వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లె ట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన ఆడెపు కొమురయ్యకు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిత్తలూరు రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్లకొండ రాములు, జిల్లా మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణా కార్యక్రమం

**నవ తెలంగాణ -ఆత్మకూర్ ఎస్**



మండలంలోని ఆత్మకుర్ ఎస్ గ్రామంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి దివ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడుతూ రైతులు భూమిలో భాస్వరంనిల్వలు అధికంగా ఉన్న కారణంగా భాస్వరాన్ని కరిగించు బ్యాక్టీరియా జీవన ఎరువులు పశువుల ఎరువులతో కలిపి దమ్ములో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ రైతులు మిర్యాల లింగారెడ్డి, సుదిరెడ్డి శేఖర్ రెడ్డి, కసగాని లింగయ్య, కసగాని మల్సూర్, ఉప్పుల పిచ్చయ్య బట్టిపెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు దక్కేంతవరకు పోరాటాలు



హుజూర్‌నగర్ టౌన్

**నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్**

అర్హులైన పేదలందరికీ ఇండ్లు దక్కేంతవరకు పోరాటాలు సాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికిగాను రూ. 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో సుమారు 4000 మంది ఇల్లు లేని నిరుపేదలు అద్దె ఇండ్లలో జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ సమీపంలోని రామస్వామి గట్టు వద్ద గల రెండువేల ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి





కోదాడరూరల్

నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. అనేక పోరాటాల అనంతరం అసంపూర్తిగా ఉన్న ఈ ఇండ్ల నిర్మాణానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున వెంటనే పనులు చేపట్టాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, నరసింహారావు, మండల కార్యదర్శి పీ.హుస్సేన్, నాయకులు శీలం శ్రీను, రేపాకుల మురళి, ఎలక సోమయ్య , కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, పర్వతాలు, సాంబయ్య, వీరబాబు, శ్రీను, సాంబయ్య, వెంకటరెడ్డి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట

**కోదాడరూరల్ :** అర్హులైనపేద ప్రజలకు కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ మేనేజర్ రమేష్‌కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, రైతు సంఘం నాయకులు సిహెచ్.భీమయ్య, శరభందరరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏసోబు, శ్రీనివాస్, సంగమయ్య, సీఐటీయూ నాయకులు గంటా నాగరాజు, మన్యం లింగయ్య కాటయ్య సైదులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మండల వ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు..1994 నుండి 2000 సంవత్సరం వరకు గత ప్రభుత్వ ల హయాంలో పేదల ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల స్థలాలకు వెంటనే పట్టాలు ఇచ్చి పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరంతహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవింద్,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మేకర బోయిన సైదమ్మ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సీఐటీయూజిల్లా అధ్యక్షుడు రాంబాబు, కొప్పుల రజిత, మేకన బోయిన శేఖర్, టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య,వల్లపు దాసు సాయికుమార్, అర్వపల్లి లింగయ్య, నాగరాజు, ఉస్సు తదితరులు పాల్గొన్నారు.

**మోతే :** అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



మోతే

మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మూడు సంవత్సరాలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు .మండల కేంద్రముతో పాటు ఇవ్వాళ పురం, అప్పన్నగూడెం గ్రామాలలో డబుల్



నూతనకల్

బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకపోవడం విచారకరమన్నారు .అనంతరం తహసీల్దార్ యాదగిరి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జీఎస్ చర్లపల్లి వెంకన్న సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

**నూతనకల్ :** అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ కి వినతి పత్రం అందజేశారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా అర్హులైన పేదవారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ను నిర్మించి ఇవ్వాలని మండల పరిధిలోని అమలు అయి అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూములను కాంట్రాక్టు దారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం నగదును వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అంజపెల్లి లక్ష్మయ్య సిఐటియు మండల నాయకులు బొజ్జ శీను రైతు సంఘం నాయకులు కందాల కృష్ణారెడ్డి బాలగాని సోమయ్య మందడి చంద్రారెడ్డి ఉప్పల్ రెడ్డి యువజన సంఘ నాయకులు బొజ్జ విజయ్ ఇరుగు రమేష్ బత్తుల తిరుమలేష్ గొర్ల మేకల సంఘం మండల అధ్యక్షులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సభ్యులుగా కొట్టు సురేష్, కమతం నాగర్జున

**నవతెలంగాణ-హుజూర్ నగర్**



ఈనెల 11వ తేదీన హుజూర్‌నగర్ కోర్టులో జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్‌కు జూనియర్ సీనియర్ కోర్టులకు సభ్యులను నియమిస్తున్నట్లు హుజూర్ నగర్ మండల న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మెన్, సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ సివిల్ జడ్జి సంకేత మిత్ర ప్రిసేడింగ్ ఆఫీసర్‌గాను న్యాయవాదులు కొట్టు సురేష్, కమతం నాగార్జున సభ్యుడిగా వ్యవహరిస్తారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అదేవిధంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లోకదాలత్ సభ్యులుగా నారాయణరెడ్డి మహేష్ వ్యవహరిస్తారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం

- ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**



సర్వేంద్రియానం నయనం ప్రధానం అని ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ద్వారకుంట, యర్రవరం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు , ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలన్నారు. మొదటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేశారో అదేవిధంగా అంతకుమించి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వీరేపల్లి సుబ్బారావు, ముత్తవరపు ఆంధ్రజ్యోతి రవి, పాముల మస్తాన్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి,ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్లు ముత్తవరపు రమేష్, నలజాల శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు దాసరి వీరబాబు, అన్నెం అంజిరెడ్డి, జాలా శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, పంచాయతీ కార్యదర్శులు, సైదులు, బాలరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**నవతెలంగాణ-కోదాడరూరల్**



మండల పరిధిలోని భీక్యతండా గ్రామములో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బాణోత్ అంబేద్కర్ ప్రారంభించి రైతులకు శుక్రవారం ఉచితంగా మందుల పంపిణీ చేశారు. మండల పశు వైద్యాధికారి నాగేంద్ర బాబు మాట్లాడుతూ రెడ్లకుంట , కూచిపూడితండా, భీక్య తండా గ్రామము లోని 3 నుంచి 8 నెలల వయస్సు ఉన్న ఆడ దూడల కు బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేసేమని తెలిపారు. అదేవిధంగా 40 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స , 20 దూడల కు నట్టల నివారణ, 200 గొర్రెలకు చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటేశ్వర, ఖాన్, అరుణ, రావు, సాయికృష్ణ, శ్రీను,శరత్, లక్ష్మమ్మ గోపాల మిత్రులు ఆదినారాయణ, రైతులు సైదులు, చిన్న, బిగణ తదితరులుపాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు



- జెడ్పీచైర్‌పర్సన్ దీపిక యుగంధర్ రావు

**నవతెలంగాణ-తుంగతుర్తి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పల్లె దవఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన,రూ .10 లక్షల వ్యయంతో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంతో పాటు గ్రామీణ క్రీడా ప్రాంగణం,పల్లె ప్రకృతి వనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో వైద్యం చేయించుకోవాలంటే పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోనే పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి, మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ యువతకు అందుబాటులో ఆట స్థలాలను ఏర్పాటు చేయడంతో పాటు, పట్టణాలకు తీసిపోకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పకృతి వనాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్,స్థానిక సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఎంపీడీవో భీమ్ సింగ్, డి ప్రభాకర్, ఏఈ ప్రభు కిరణ్, గ్రామ కార్యదర్శి శ్రీధర్,ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మాజీ సర్పంచులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-చిలుకూరు**

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బానోతు పంతులు అన్నారు. శుక్రవారం మండలంలోని జానకినగర్ తండా గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోన రైతులు ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 62 పశువులకు ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బానోతు కృష్ణ చైతన్య పశు వైద్యాధికారి వీరారెడ్డి, సిబ్బంది వీరబాబు, తరుణ్, గోపాల మిత్రులు వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్, నరసింహారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి

**నవతెలంగాణ-చిలుకూరు**

రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దొడ నరసయ్య భవనంలో సీపీఐ తెలంగాణ రైతు సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పోజు సూర్యనారాయణ, కంబాల శ్రీను బొల్లు ప్రసాదు, వాసిరెడ్డి సోమిరెడ్డి, వీరబాబు, రామిశెట్టి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన డ్రైవర్ల వేతనాలు చర్చలు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



రైస్ మిల్లు డ్రైవర్ల వేతనారా పెంపు చర్చలు వాయిదా పడినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గం అధ్యక్షుడు పచ్చిపాలఉపేందర్, ఐ ఎన్‌టీయూసీ కార్యదర్శి బెల్లంకొండ గురువయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను తెలిపారు. యజమాన్యం కార్మిక సంఘం నాయకులు, కార్మికుల మధ్య జరిగిన చర్చలు తెలిపారు. కార్మికులు వేతనాలను మూడు వేల ఒక వంద పెంచాలని కోరగా యజమాన్యం 2000 వరకు పెంచటానికి అంగీకరించినట్లు వారు తెలిపారు. దీంతో చర్చలు వాయిదా పడ్డాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా డ్రైవర్ల వేతనాలు పెంచాలని కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, గజ్జి ప్రభాకర్, కుక్కడపు కోటేశ్వరరావు, రామ్మోహన్ రావు, గెల్లి అప్పారావు, దొంగరి వెంకటేశ్వర్లు, గీత వెంకటేశ్వర్లు, చింతకాయలమల్లయ్య, ఆకం కోటేశ్వరరావు, పర్వతాలు, సలికంటి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- సర్వేజనా ఫౌండేషన్ చైర్మెన్ బందారు కవితారెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**




విద్యార్థులు సర్వేజనా ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫౌండేషన్ చైర్మెన్ బందారు కవితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తమ్మర, అనంతగిరి మండలంలోని శాంతినగర్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పేదరికాన్ని జయించాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని విద్యార్థులందరూ పరీక్షలు సమీపిస్తున్నందున స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అలాగే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎల్ఎన్‌రెడ్డి, ప్రసాద్‌రావు, జాఫర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత ,పందిరి సుజాత, సాదే లక్ష్మీనారాయణ, ప్రసాదరావు, కన్నం సాహెబ్, లక్ష్మి, నరసింహ, స్వర్ణకుమారి, ఉషా, జయ, శ్రీధర్ ,మంగమ్మ విజయలక్ష్మి ,స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## మోతే మండలం కాంగ్రెస్ ఖాళీ అన్న మాట అవాస్తవం

- పోలీస్, రెవెన్యూ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి పార్టీ కోసం వాడుకుంటున్నారు
- అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతూ చేర్చుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీలో లింగారెడ్డి అన్ని పదవులు అనుభవించి పార్టీ వీడడం సరికాదు

**నవతెలంగాణ-కోదాడరూరల్**



మోతె మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారం అవాస్తవమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మోతే మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోతె మండలం మాజీ ఎంపీపీ లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి పార్టీ వీడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ లింగారెడ్డికి అన్ని విషయాల్లో పెద్దపీట వేసిందని, గౌరవించే పార్టీని వీడి గౌరవం లేని పార్టీలో చేరారని విమర్శించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సీనియర్ నాయకులు చంద్రారావులనే పక్కకు పెట్టారని లింగారెడ్డికి ముందు రాబోయే రోజుల్లో ఆ పార్టీ అంటే ఏమిటో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ టికెట్ రాదనే భయంతో అక్రమ అరెస్టులకు బెదిరింపులకు పాల్పడుతూ పలు పార్టీల నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. శాండు ల్యాండ్ వైను వ్యాపారాల్లో భాగాలు ఇస్తామంటూ ప్రలోభాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని అది నిజమైన పార్టీ బలం కాదని రాబోయే ఎన్నికల్లో నిజమేమిటో తెలుస్తుంది అన్నారు. ఎంపీ ఉత్తమ్ మాజీ ఎమ్మెల్యే పద్మావతి లపై ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శించడం పరిపాటి అయిందని నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా వారు ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడే జరిగిందేనన్నారు. గత ఎన్నికలో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే 100 రోజుల్లో మోతే మండలానికి పాలేరు జలాలు అందిస్తానని ఇచ్చిన హామీ నాలుగేళ్లు దాటిన నేటి వరకు అమలు కాలేదని ఎద్దేవా చేశారు. నేటికీ మోతే, మునగాల, చిలుకూరు మండలాల రైతులు పొలాలకు నీళ్లు అందక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అధికార బలంతో పోలీసు రెవెన్యూ వ్యవస్థలను విచ్చినం చేసి అధికారులను పార్టీ కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు బెదిరింపులకు లొంగవద్దని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అండగా ఉంటారన్నారు. అక్రమ కేసులు అరెస్టులు బెదిరింపులపై త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ వ్యాపారాలు బెదిరింపులపై అధిష్టానానికి అన్ని నివేదికలు అందయన్నారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించినట్లు కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 50 వేల మెజారిటీతో గెలుపు సాధిస్తుందన్నారు రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధుసూధన్ రెడ్డి,లింగయ్య, పద్మ రెడ్డి,ఎల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భవన నిర్మాణం మే నెల చివరినాటికి పూర్తి చేయాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**



నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు మే నెల చివరినాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కుడ-కుడ ప్రాంతంలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి సందర్శించారు. జరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ పనులు మందకొడిగా జరుగుతున్నాయని పనులను వేగవంతం చేసి మే నెల చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్డింగ్ ప్లాన్ కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను ఆర్ అండ్ బి ఈ ఈ ఎం యాకోబును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్ ,ఆర్ అండ్ బి ఏ ఈ యుగంధర్, గుత్తేదార్ ఇంజనీర్లు రవి కిషోర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాత నేరేడుచర్లలో డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

**నవ తెలంగాణ -నేరేడుచర్ల**



పాత నేరేడుచర్లలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలని ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నేరేడుచర్ల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కమలానగర్, శాంతినగర్, పాత నేరేడుచర్ల ప్రజలందరూ కలిసి



ఎక్కడినుండి సేకరించిన చెత్త, వ్యర్థ పదార్థాలు తీసుకువచ్చి జనావాసాల దగ్గర ఉన్న పాత నేరేడుచర్ల లోని డంపింగ్ యార్డ్‌లో వేయటం ఏంటని పలుమార్లు ప్రశ్నించారు. ఇక్కడి ప్రజలు రోజువారి కూలీలుగా వ్యవసాయ ఆధారితంగా జీవనం గడుపుతున్న గ్రామాలని, గతంలో అనేక సందర్భాల్లో గౌరవ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, గతంలో వారు డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని డంపింగ్ యార్డులో చెత్తను రీసైక్లింగ్ చేసి ఎక్కడికక్కడ దుర్వాసన గాని, ఈగలు దోమలు, పొగ రాకుండా ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీలు ఇచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదని కావున డంపింగ్ యార్డు ను ప్రజా ఆరోగ్యం దృష్ట్యా వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా ఈ మూడు గ్రామాల ప్రజలతో కలిసి మునిసిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. పాత నేరేడుచర్లలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులకు శంకుస్థాపన చేసి సంవత్సరం నర గడుస్తున్నా ఇప్పటికీ పని పూర్తి అవ్వలేదని, ఎందుకు పూర్తవ్వలేదని కాంట్రాక్టర్ ని గట్టిగా నిలదీయగా కోటి రూపాయలు ఖర్చుపెట్టి పనులు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి నయా పైస రాలేదని అందుకే పనులు ఆపేశామని తెలిపారన్నారు. జిల్లా కలెక్టర్ మరియు అధికారులు వచ్చి పరిశీలించి వెళ్ళారే తప్ప ఇప్పటివరకు పనులు పునర్నిర్మాణం చేపట్టలేదని, పాత స్మశాన వాటిక స్థలంలోనే ఇప్పుడు వైకుంఠధామం నిర్మిస్తున్నందువలన ఈ మూడు గ్రామాల ప్రజలలో ఎవరైనా చనిపోయినట్లయితే స్మశాన వాటికలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే వైకుంఠధామం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లేనియెడల గ్రామ ప్రజలతో కలిసి కార్యచరణ రూపొందిస్తామన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**నవతెలంగాణ-నాగారం**



పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మండల ఎంపీడీవో శోభారాణి అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలో గ్రీన్ డే సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడారు. జీవకోటి మనుగడకు మొక్కలే జీవనాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, పంచాయతీ సెక్రటరీ కొమ్ము అరుణ్, ఈసీ ముక్కంటి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవాలయాల్లో కుమ్మరులను పూజారులుగా నియమించాలి

**నవతెలంగాణ -తిరుమలగిరి**



కుమ్మరి కులస్తులను స్థానిక గ్రామాలలో గ్రామ దేవతలైన మైసమ్మ, పోలేరమ్మ, మాంకాలమ్మ, పోచమ్మ, దేవాలయాల్లో పూజారులుగా నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా ప్రత్యేక జీఓ ఉత్తర్వులు విడుదల చేయాలని శాలివాహన సంఘం మండల అధ్యక్షులు పాలబిందల సుభాష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రజలు కులవృత్తులని కొనసాగించిన ప్రస్తుతం వారి ఉత్పత్తుల్ని కొనే నాధుడు లేక వృత్తిదారులు ఆకలి చావులు చస్తున్నారన్నారు. మార్కెట్లో పోటెత్తిన ప్లాస్టిక్, స్టీలు సామాన్లు మన్నిక ,అందం, ఆకర్షణీయంగా ఉండడంతో పేద మధ్యతరగతి ప్రజలు కూడా వాటిని కొనడానికి ఇష్టపడుతున్నారన్నారు. పేదవాడు ఫ్రిడ్జ్‌గా కుండా ఉపయోగపడుతుందని మానవాళికి కుండనీరు ఆరోగ్య ప్రదాయిని అని స్వచ్ఛంద సంస్థలు గొంతెత్తి చెప్పినా అది చెవిటి వాడు ముందు శంఖం ఊదిన చందంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామ దేవాలయాల్లో పూజారులుగా నియమించాలని, కుమ్మరుల అభివృద్ధికి నిధులు కేటాయించి ఆర్థికంగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.



## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని నమిలే గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆలేరును అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరుస్తానని తెలిపారు.అనంతరం వాటర్‌క్యాన్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, సిల్వేరు బాలరాజు గౌడ్, ఇంజ నరేష్, రాంజీ నాయక్ ఎర్రోళ్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీకి సన్మానం

నవతెలంగాణ భువనగిరి



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రావ్ ఆధ్వర్యంలో డీసీపీ రాజేష్ చంద్రను కలిసి శుక్రవారం సన్మానించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ రఘు, వెంకట సురేష్ కుమార్, కార్యదర్శి ఆగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# మూలుగుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు

- నిర్మాణం పూర్తి అయిన లబ్ధిదారులకు అందని వైనం
- లబ్దిదారుల ఎంపిక పూర్తి .?
- ప్రభుత్వ అధికారుల జాప్యంపై ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

ప్రభుత్వ పథకాల ఆశయాలకు తూట్లు పడుతున్నాయ్. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లబ్దిదారుల చెంతకు చేరడం లేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిందే చాలా తక్కువ. ఆ నిర్మించిన ఇండ్లు కూడా నేటికీ లబ్దిదారులకు అందించడం లేదు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం 72 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుంది. మండలంలో ఒకే ఒక్కచోట నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,నిర్మాణం పూర్తయినా కూడా లబ్దిదారులకు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

**గ్రామసభలో లబ్దిదారుల గుర్తింపు..**

దండు మల్కాపురం గ్రామంలో నిర్మించిన 72 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 189మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు.మునుగోడు ఉప ఎన్నికలకు ముందే వీరిలో గ్రామ సభ ద్వారా లబ్దిదారులను 94మందిని ఎంపిక చేశారు. అయితే గ్రామంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 22 మంది నిజమైన లబ్దిదారులు ఉన్నారు.ఇక ఎస్సీ, ఎస్టీలకు 36 ఇండ్లు, మైనార్టీలకు 7 ఇండ్లు కేటాయించినట్టు అధికారులు చెప్పారు. అందుకు విరుద్దంగా ఎస్సీ, ఎస్టీ లకు 22 ఇండ్లు, మైనార్టీలకు 7 ఇండ్లు కేటాయిస్తున్నట్టు లబ్దిదారులకు తెలియడంతో గ్రామ సభలో పెద్ద ఎత్తున అభ్యంతరం తెలిపారు. నిజమైన లబ్దిదారులను ఎంపిక చేస్తూ, ఆయా వర్గాలకు ఇచ్చిన ఇండ్లు వారికే ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నిజమైన పేదలకు అందేలా చూస్తామని



తహశీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.లబ్దిదారుల ఎంపిక జాబితా ఇవ్వడానికి అధికారులకు వస్తున్న అడ్డంకులు ఏంటో చెప్పాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అధికారుల నిర్లక్ష్యం,జాప్యం ఉంది.గ్రహణ పాటు వీడి లబ్దిదారులకు ఇండ్లు అందజేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికైనా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి తుది జాబితా రూపొందించి ఇండ్లు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**నిజమైన అర్హులను గుర్తించి వెంటనే ఇండ్లు ఇవ్వాలి.**

**- మీసాల శ్రీను, సీపీఐ (యం)మండల కమిటీ సభ్యులు**



గ్రామంలో లబ్దిదారుల ఎంపిక కోసం మూడు సార్లు గ్రామ సభ నిర్వహించారు.మొదటగా 120 మందిని,రెండో సారి 90మందిని ఎంపిక చేశారు.మూడో గ్రామసభ సమయంలో అనర్హులు ఉన్నారని గ్రామంలో అభ్యంతరం వ్యక్తం చేశారు.అనంతరం లబ్దిదారులను ఫైనల్ చేస్తామని తహసీల్దార్ చెప్పారు.కానీ నేటికీ ఎలాంటి సమాచారం లేదు. త్వరగా లబ్దిదారులను గుర్తించి,వెంటనే ఇండ్లు ఇవ్వాలి.

**మూడు రోజుల్లో లబ్దిదారుల ఫైనల్ లిస్ట్ ఎంపిక**

**చౌటుప్పల్ తహసీల్దార్,శ్యామ్ సుందర్ రెడ్డి**



మల్కాపురం గ్రామంలో ఇప్పటికి రెండు సార్లు గ్రామ సభ నిర్వహించాం. వచ్చిన దరఖాస్తుల్లో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేట్లు చూస్తున్నాం. ఆ గ్రామంలో ఉన్నవి 72 ఇండ్లు, రెండు గ్రామసభల ద్వారా గుర్తించినా లబ్దిదారులు 90 మందికి పైగా ఉన్నారు. మూడు రోజుల్లో గ్రామ సభ నిర్వహించి ఫైనల్ లిస్ట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం.

## రీజినల్ రింగ్ రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూములను సర్వే చేయడానికి వచ్చిన మండల స్థాయి రెవెన్యూ అధికారులు ఆర్ఐ, మండల సర్వేయర్లను శుక్రవారం భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టుబడిదారులు కార్పొరేట్ల కోసం గతంలో చేసిన అలైన్మెంట్‌ను మార్చి తిరిగి చిన్న సన్నకారు రైతుల భూముల పై నుండి రీ సర్వే చేసి వారి భూములను లాక్కోవడం దుర్మార్గమన్నారు. వెంటనే పాత పద్ధతిలోనే అలైన్మెంట్‌ను కొనసాగించాలని కొత్తగా చేసిన అలైన్మెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ డివిజన్ మాడుగుల యాదగిరి, రైతులు సోలిపురం జనార్దన్ రెడ్డి,మెట్టు రవీందర్ రెడ్డి,నాగేల్లి దశరథ,బంగారు నరసింహ,మురళి,నాగేల్లి వెంకటయ్య,నాగేల్లి వెంకటమ్మ,నారి వెంకటేష్,నారి శ్రీకాంత్,మీసాల పద్మ,బంగారు యాదమ్మ,నాగేల్లి సరిత మెట్టు నర్సిరెడ్డి,సుధాకర్ రెడ్డి ,బంగారు నర్సింహ, మైపాల్,,మీసాల శ్రీహరి,మాడుగుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కోత పెట్టిన కేంద్ర ప్రభుత్వం

- కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్

నవతెలంగాణ-మోత్కూర్



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి భారీగా నిధుల కోత విధించడం రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీల పరం చేసేలా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూర్ మండలం ముశిపట్ల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు లో ప్రవేశపెట్టిన 2023-24 కేంద్ర బడ్జెట్ లో గత సంవత్సరం బడ్జెట్ కంటే 500000 కోట్ల రూపాయలు కోత విధించిందన్నారు. దేశ రైతాంగం, రైతు సంఘాలు కోరుతున్న విధంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ఆ ధరలకు చట్టబద్ధత కల్పించడం వంటి చర్యలు ఈ బడ్జెట్ ప్రతిపాదనలలో లేకపోవడం అన్యాయమన్నారు. సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల వ్యవసాయం చేసే రైతులకు ప్రోత్సాహకులు అందిస్తామని చెబుతూనే వ్యవసాయం మార్కెట్ కార్పొరేట్ కంపెనీల మార్కెట్ గా మార్చివేసి కార్పొరేట్ వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్ లో వ్యవసారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మోత్కూరు మండల అధ్యక్షులు పాటి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, రైతు సంఘం సీనియర్ నాయకులు పైళ్ల రాంరెడ్డి , పైళ్ల పాపిరెడ్డి, పైళ్ల వరమ్మ రేసు అండాలు, పైళ్ల సరిత, ముప్ప లింగా రెడ్డి, అల్లూరి నర్సిరెడ్డి, ఎలిమినేటి సరిత, ఏపూరి కిష్టయ్య, ఎలిమినేటి ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

2022 23 విద్యా సంవత్సరానికిగాను జిల్లాలోని వివిధ ప్రయివేటు ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యను అభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు, ఫ్రెష్, మరియు రెన్యువల్‌కు గాను, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అధికారి ఎం.జైపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దరఖాస్తు గడవు తేదీ ఒకటి ఫిబ్రవరి 2023 నుండి తేదీ 31 మార్చి నెల ఆఖరి వరకు పొడిగించినట్టు తెలిపారు.



## డబుల్ బెడ్ రూంఇండ్లు ఇవ్వాలని రాస్తారోకో

నవతెలంగాణ -ఆలేరుటౌన్

నిజమైన లబ్దిదారులని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని కోరుతూ పట్టణకేంద్రంలో మహిళలు శుక్రవారం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. 4వ వార్డు కౌన్సిలర్ గుత్త శమంతా రెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిజమైన లబ్దిదారులను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఎస్ఐ ఇద్రిస్ అలీ , అదనపు ఎస్ఐ వెంకట శ్రీనివాసులు రాస్తారోకో వద్దకు చేరుకొని మహిళలను శాంతింపజేశారు, రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్రవంతి , వనపర్తి సర్వర్, గుర్జకుంట సరిత, గురజాకుంటా మంజుల ,చిలక వెంకటమ్మ, వాళ్ళల ఉప్పలమ్మ, చిలుక మాధవి, దండ బోయిన లక్ష్మి, ముసం సంతోష, జంధ్యాల లక్ష్మి, శయి మున్నీసా, పెంటమ్మ, నజమా, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ పున: ప్రతిష్ఠమహోత్సవాల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ- బీబీనగర్

మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠమహోత్సవాల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆలయ గోపురం శిఖర ప్రతిష్ఠ అనంతరం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆల్వ బసవ రెడ్డి స్థానిక సర్పంచ్ గణేష్ యాదవ్ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ సందిగారి బసవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## నిరసన దీక్ష విజయవంతం చేయండి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఈనెల6న ఎమ్మార్వో ఆఫీస్ ముందు డబుల్ బెడ్ ఇండ్ల గురించి చేపట్టే నిరసన దీక్ష చేపట్టడం విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు డబుల్ బెడ్ ల గురించి దరఖాస్తులు పెట్టుకున్న వాళ్ళందరూ 6న తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చూడబోయిన కనకయ్య, చౌడబోయిన పరశురాములు, వ్యకాస జిల్లా నాయకులు జానమ్మ, ఏఐటీయూసీ నాయకులు గిరబోయిన స్వామి, సరళ పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలకూ ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలి

నవతెలంగాణ -రామన్నపేట



విద్యార్థుల, ప్రజల సౌకర్యార్థం రామన్నపేట మండలంలో అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్ ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆద్వర్యంలో శుక్రవారం నల్లగొండ డిప్యూటీ రిజనల్ మేనేజర్ శివకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని గ్రామాలకు ఆర్.టి.సి బస్సులు రాకపోవడంతో ప్రయివేటు వాహనంలో రోజుకు 80 రూపాయల చార్జీలు భరించలేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు పునరుద్ధరించడం వల్ల ప్రజలకు ఉన్న ప్రధాన రవాణా సమస్య కూడా నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు కంబాలపల్లి సాయి చరణ్, ఉప్పలపల్లి మత్స్యగిరి, పుట్టల ఉదయ్, పబ్బతి శివ, నమృతిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కోసం ముందుకు రావడం అభినందనీయం

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



జినారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పుల్లా రెడ్డి గ్రూప్ వారు జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే వర్క్ షాపులు, కౌన్సిలింగ్ కార్యక్రమాల నిర్వాహణకు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్‌ను జీఎన్ఐటి రెడ్డి గ్రూప్ వారు కలిసి జిల్లాలో చైల్డ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌ను పెంపొందించు కోవడానికి, క్యాంపుల ద్వారా అవగాహన కల్పిస్తామని అన్నారు. భవిత సెంటర్ లలో ఐఈఆర్‌సీలకు వర్క్ షాప్ ఏర్పాటు చేసి పిల్లల బాగోగులు, చదువులో ముందుండేందుకు గాను అవగాహన కల్పిస్తామన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో ఆడపిల్లలకు కెరీర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ఏమైనా అవసరం ఉంటే తగిన సూచనలు, సలహాలు చేసి వారికి అవసరమైన స్కిల్స్ మెరుగుపర్చుతామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, క్యాంపులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో 20 భవిత సెంటర్లలో పిల్లలకు క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, పిల్లల యొక్క భవిష్యత్తు బాగుదలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారికి వర్క్ షాప్ ద్వారా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, సెక్టోరియల్ అధికారి ఆండాళు, జీఎన్ఐటీ పుల్లా రెడ్డి గ్రూప్ చైర్మెన్ , సునంద, ఫ్యాకల్టీ హెడ్ పాల్గొన్నారు.

## నాసిరకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం


నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు వచ్చాయి. నిర్మాణం తగు జాగ్రత్తలు తీసుకోకుండా సిమెంటు ఇసుక సమపాలలో లేకపోవడం కారణంగా నాసిరకంగా పనులు చేపట్టడంతో పై కప్పు పై వర్షాకాలంలో కురిసిన వర్షాలకు అప్పుడే మట్టి ఇసుక తేలిపోతుంది. భవన నిర్మాణం జరిగి కేవలం ఆరు సంవత్సరాలు మాత్రమే అయ్యింది. నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం ప్రభుత్వ నిధులతో ఆలేరు మండల, పరిసర మండలాల, ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యా , సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2016 సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసుకుంది. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తేదీ 24 ఒకటవ నెల 2017లో ఈ డిగ్రీ కళాశాలను అట్టహాసంగా ప్రారంభించారు. పైకప్పు పై సిమెంటు మట్టి తేలిన కారణంగా స్లాబ్ పై పెచ్చులు ఊడిపోతున్నాయి. మరమ్మతులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ తన సమయమైపోయిందని చేతులెత్తేస్తున్నాడు. పట్టణంలోని ఇంటర్మీడియట్ కళాశాలలో సైతం గోడలు పగుళ్లు పట్టి పెచ్చులు ఊడిపోవడంతో వర్షానికి కురుస్తుంది, విద్యార్థులకు తగు సౌకర్యాలు లేకపోవడంతో చెట్ల కిందనే వారికి పాఠాలు బోధించే పరిస్థితి అధ్యాపకులకు నెలకొంది. తహసీల్దార్ సైడ్ కార్యాలయం సైతం పెచ్చులు ఊడిపోయి స్లాబ్ గోడలు పగుళ్లు ఏర్పడ్డాయి. ఎప్పుడు పైనుండి పెచ్చులు ఊడి పడతాయేమోనని సిబ్బంది ,అధికార యంత్రాంగం భయాందోళనకు గురవుతున్నారు. ప్రధాన కార్యాలయాల పరిస్థితి, ప్రభుత్వ డిగ్రీ ,ఇంటర్మీడియట్ కళాశాల పూర్తిగా పాడవకముందే మరమ్మతులు చేపట్టాలని పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు కోరుతున్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్




తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా విద్యారంగానికి నిధులు కోత విధించడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. అనంతరం ఆర్ ఐ నరేంద్ర చారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, ఉపాధ్యక్షులు విక్రమ్, భవాని, లావణ్య ,రమ్య ,పూజిత, క్రిస్టఫర్, కళ్యాణ్, సుందర్ ,రాజేష్, కిరణ్ ,వెంకటేష్ ,మనోజ్, సిద్దులు, రాకేష్ ,రాజు, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

## రైతుల హక్కుల సాధన కోసమే పోరాటం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

తెలంగాణలోని రైతుల హక్కుల సాధన కోసమే తమ సమితి పోరాడుతుందని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి జిల్లా కార్యవర్గం సమావేశం జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల హక్కుల సాధన కోసం సమితి నిరంతరం పోరాడుతుందని, రైతు రాజ్య స్థాపన కోసం పనిచేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజులా రెడ్డి, గౌరవ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కవిత రెడ్డి సబితా రెడ్డి, గౌరవ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సబ్బిడీ లింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఆన్ రెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ వడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

**17 మండలాల అధ్యక్షుల ప్రకటన**

జిల్లాలోని 17 మండలాలకు మండల అధ్యక్షులను ప్రకటించారు. భువనగిరి మండల అధ్యక్షుడిగా బల్ల రవి, ఆలేరు అధ్యక్షులుగా బత్తుల రాజిరెడ్డి, ఆత్మకూరు అధ్యక్షులుగా నరసింహ, బీబీనగర్ అధ్యక్షులుగా హరిబాబు, చౌటుప్పల్ అధ్యక్షుడిగా రాజు, మోత్కూర్ అధ్యక్షులుగా నారాయణరెడ్డి, సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులుగా సతీష్, పోచంపల్లి అధ్యక్షులుగా వసంత, రాజపేట అధ్యక్షులుగా కరుణాకర్ యాదవ్, రామన్నపేట అధ్యక్షులుగా అంజయ్య, తుర్కపల్లి అధ్యక్షులుగా మహేష్, వలిగొండ అధ్యక్షులుగా కే రమేష్, యాదగిరిగుట్ట అధ్యక్షులుగా లక్ష్మయ్య, గుండాల అధ్యక్షులుగా మల్లేష్, అడ్డగూడూరు అధ్యక్షులుగా రవీందర్ రెడ్డి, మోటకొండూరు అధ్యక్షులుగా జి స్వామి, బొమ్మలరామారం అధ్యక్షుడు నవీన్ రెడ్డిలను ప్రకటించారు.

## గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్




మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సామూహిక శ్రీమంతం, అక్షరభాశం, పుట్టినరోజు వేడుకలు బాలింతలకు పోషకార విలువల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గును గుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గర్భిణులు ప్రతి రోజు జాగ్రత్తగా ఉండాలని, అంగన్వాడీ నుండి తీసుకునే పోషక ఆహారాన్ని క్రమం తప్పకుండా తినాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపెర్వైజర్ సుమతి, అంగన్వాడీ టీచర్స్ కుంచం సువర్ణ, శ్రీరామ్ జానకి, ఏ ఎస్ ఎం కస్తూరి, ఆశ కార్యకర్తలు భోగ పుష్ప , తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచితంగా నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోర్పురి సైదులు అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రైతులు పశువులకు సోకే వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మందుల శ్రీశైలం,దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ,పాల్గొన్నారు.

**విద్యార్థులకు హెల్త్‌క్యాంప్**

మండలంలోని నేలపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దివిస్ పరిశ్రమ యాజమాన్యంశుక్రవారం విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు.పాఠశాలల్లోని 164 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చౌట వేణుగోపాల్,ఎంపీటీసీ తడక పారిజాత లు మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు,వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను విస్తృతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మెన్ అజయ్ మిశ్రా (ఐ ఎ ఎస్) కోరారు. మొదటిసారిగా జిల్లా కు వచ్చిన రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్‌ను పూలబొకే, శాలువా తో రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో ఆయన సంస్థ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఏర్పాటుకు సహకరించాలని సభ్యులు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ , రెడ్ క్రాస్ కమిటీ చైర్మెన్ పమేలా సత్పతి, వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహ రెడ్డి, సభ్యులు కొడారి వెంకటేష్, దిడ్డి బాలాజీ,జంపాల అంజయ్య, మొగుళ్ళ రాజిరెడ్డి, ఎస్.ఎన్ చారి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## విజేతలకు అభినందనలు

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 2వ తేదీ నుండి 5 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వనేషనల్ మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2023 కు గాను జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలలో సిల్వర్ మెడల్ విజేతలుగా భువనగిరి పట్టణానికి చెందిన అంబోజు అనిల్ కుమార్, గోనూరు శ్రీనివాస్ నిలిచారని జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి కె.ధనంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన అంబోజు అనిల్ కుమార్ అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్లు పరుగు పందెంలో సిల్వర్ మెడల్ ,గోనూరు శ్రీనివాస్ షాట్ పుట్ విభాగంలో సిల్వర్ మెడల్ విజయం సాధించినట్టు తెలిపారు. వారు భవిష్యత్తులో ఇంకా ఎన్నో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే అన్నీ రకాలైన క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

## షేవింగ్-కటింగ్ కిట్లు అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉన్న నాయీ బ్రాహ్మణ సోదరులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో షేవింగ్-కటింగ్ కీట్స్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల వారి సమస్యలు తెలుసుకున్నారు.వారికి ఏ కష్టం వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు,మీరు రాజకీయాల్లో ముందు ఉండాలని,పని చేసే నాయకుడికి పట్టం కట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సీపీఐ(ఎం) జిల్లా స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ - భువనగిరి.

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశం శనివారం భువనగిరి పట్టణంలోని నల్లగొండ రోడ్డులోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం చేసే పోరాటాలు, ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు నిర్ణయాలు తీసుకుంటూ మన్నారు.

## పట్టాలు ఇచ్చిన వారికే ఇండ్లస్థలాలు చూపించాలని వినతి

నవతెలంగాణ - భువనగిరి

హుస్నాబాద్ గ్రామ పరిధిలోని 107 సర్వే నెంబర్ గతంలో ఇండ్ల స్థలాలను ప్రభుత్వం థర్డ్ ఫెస్ వారికి పట్టాలు ఇచ్చిన వారికే స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్డ్ ఫేస్ వారికి ఇచ్చేసరికి రైతులు భూమి అని కోర్టులో కేసు వేశారని రైతు సమస్యలు అయిపోయిన తర్వాత మాట్లాడి మరల మీకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పుడు బస్వాపురం ప్రాజెక్టులో ఇండ్లు కోల్పోయిన వారికి ఈ స్థలాన్ని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోని లబ్ధిదారులు ఆ స్థలాలలో అప్పులు చేసి కొంతమంది బిస్మెంట్ కట్టినారని,పునాదులు తీసి రాళ్ల వేసినారు. వాటర్ రింగులు వేయడం జరిగిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం అధికారులు అవేమీ చూడకుండా పునాది తీసిన వాళ్లని లెవెల్ చేసి ఆ ప్లాట్లుగా మార్చి వాళ్లకు కేటాయిస్తున్నారని తెలిపారు. వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బందే ఎల్లయ్య, వనం గిరి, వోల్దా అంజయ్య, తూర్పాటి లింగం, మేడబోయిన బాలరాజ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రం చెందిన ఆలేటి బాలరాజు భార్య,ఆలేటి లత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి బీజేపీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ పడాల శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల మహేష్ ,కటకం బాలరాజు, నంద గంగేష్ ,తోట వెంకటయ్య , పేరపు ఆనందు, మల్లెడ్డి నరసింహారెడ్డి, పస్తము అంజనేయులు, వడ్డెమాను కిషన్ ,పత్తి రాములు, ఆయిల్ సందీప్ ,బందెల శుభాశు, రామోజీ హరి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ

నవ తెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన ఉద్దమర్రి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి మహేందర్, పూజారి వెంకటేశం, జహంగీర్, బిమరి సాయి బాబు, బిమరి ఓజి ,చిక్కుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## జాంబవ మహాసేన ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రామన్నపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన ముత్యాల వెంకటమ్మ కుటుంబానికి శుక్రవారం జాంబవ మహాసేన రూ.10,700 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జాంబవ మహా సేన నాయకులు నోముల యాదగిరి, నోముల స్వామి, నోముల నరసింహ, ముత్యాల దానయ్య, ముత్యాల శివ, లింగయ్య, పర్వతాలు, భిమలింగయ్య, నోముల పతప, మస్కు మోహన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

మోత్కూర్ నవతెలంగాణ రిపోర్టర్ అవిశెట్టి యాదగిరి కుటుంబంపై దౌర్జన్యంగా దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు వారిని కఠినంగా శిక్షించాలని ఆత్మకూర్ మండల జర్నలిస్టులు కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి మధు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ యాదగిరి ఇంటి వద్దకు వెళ్లి అతని, అతని కుటుంబ సభ్యుల పై దౌర్జన్యంగా దాడులు చేసి, బూతులు తిట్టి పరువు తీసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ జే 143 యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటిగనేష్ ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షులు రేగోటి పాండురంగం మండల అధ్యక్షులు చెరుకు మల్లేష్ కార్యదర్శి లోడి భాస్కర్ జర్నలిస్టులు పెండ్యం సత్యపాల్ రాచమల్ల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

దళితబంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలుక మర్రి గణేష్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్ మాదిగ హాజరై, మాట్లాడారు. దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల పాత్ర ఉండటం వలన అసలైన నిరుపేద దళితులకుఅందడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు వారికి నచ్చిన వారికి, వారి అనుచరులకు ఇస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి కి వినతి పత్రం అందజేశారు. . ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి రంగాపురం స్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు కూరెళ్ల



రమేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్ మాదిగ, అధికార ప్రతినిధి భూషి మహేష్, మహిళా అధ్యక్షురాలు సురపంగ సుగుణ, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాసగళ్ల రమేష్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి గంగాపురం రాములు, ఉపాధ్యక్షులు సంగి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతం శివలింగం ప్రతిష్ఠాపనతో పునీతమైనది

- శివ అంటే మంగళం, సౌభాగ్యం, కల్యాణం
- విశాఖ శారాదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి
- సిరిపురం గ్రామంలో దేవతామూర్తుల విగ్ర ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ -రామన్నపేట



అరుదైన శివలింగంతో పాటు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీ గణపతి, సుబ్రమణ్య స్వామి,



ఆంజనేయ, కాలభైరవ విగ్రహాలతో పాటు నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేయడంతో ఈ ప్రాంతమంతా పునీతమైపోయిందని శ్రీ విశాఖ శారాదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎళ్ళ నాగమణి- బుచ్చిరెడ్డి దంపతులు కోట్లాది రూపాయలు వెచ్చించి నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఆలయంలో ప్రతిష్ఠించిన శివలింగం అద్భుతంగా అపురూపంగా ఉందన్నారు. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని, ఆధ్యాత్మిక చింతన పెంపొందించబడుతుందని ఆయన అన్నారు. ఆధ్యాత్మికత ప్రబలినచోట ప్రశాంత వాతావరణం ఉంటుందని, ఆనందంగా ప్రజలు జీవిస్తారని ఆయన అన్నారు. శివ అంటే కళ్యాణం, సౌభాగ్యం, మంగళం, శోభా అని ఆయన అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, శాంతి కళ్యాణం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎల్ల నాగమణి బుచ్చిరెడ్డి, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, వివిధ పార్టీల పార్టీ జిల్లా నాయకులు కొండేటి మల్లయ్య, దైద రవీందర్, మేక అశోక్ రెడ్డి, పున్న జగన్మోహన్, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నర్సిరెడ్డి, కునూరు ముత్తయ్య, అప్పం రామేశ్వరం, రాపోలు నరసింహ, రాపోలు స్వామి, నన్నూరి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మకొమ్మకో గూడు..కట్టుకున్నాం చూడు

నవతెలంగాణ -బొమ్మలరామారం

పక్షులు నివాసం ఉండడానికి గూళ్ల నిర్మాణంలో ప్రత్యేకతను చాటుకుంటాయి. మనిషి మేథస్సుకు మించి అల్లికలు చేస్తుంటాయి. ఎవరికీ అందనంత ఎత్తుల్లో, చెరువులు, వాగులు,నదీ పరివాహక ప్రాంతాలలో ముళ్ల చెట్లు ప్రత్యక్ష రక్షణతో వీటిని నిర్మించుకుంటాయి.ముఖ్యంగా పచ్చదనం





పర్యకునే ప్రస్తుత సమయంలో వీటిని ఏర్పాటు చేసుకుంటాయి. తుఫాన్ వచ్చినా.. ఈదురు గాలులు వీచినా.. గూడు చెక్కుచెదరకుండా పటిష్టంగా నిర్మించుకోవడం వాటి విశేషం. ఇలా పక్షి ప్రతిభకు ప్రతిరూపంగా నిలిచిన ఈ దృశ్యాలు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల శివారులో..నవ తెలంగాణ కెమెరాకు చిక్కాయి.

## ఆలయ పనులు పరిశీలన

నవతెలంగాణ -బీబీనగర్

మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ విమాన గోపురం, రాజగోపురం పనులను శుక్రవారం తెలంగాణ దేవాలయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు పరిశీలించినారు, ఆలయ పనులపై సమాచారాన్ని ఆలయ కమిటీ చైర్మన్ ద్వారా తెలుసుకున్నారు, పనులు మరింత వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్, ధర్మకర్త మండలి సభ్యులు అశోక్ కుమార్ గుప్తా, యాకరి యాదగిరి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి,గ్రామస్తులు యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, ఉప్పల చారి, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి ప్రయోజనాల కోసమో దళిత జాతిని తాకట్టు పెట్టొద్దు

-జర్నలిస్టులపై దాడులు సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు

-టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్

నవతెలంగాణ-మోత్కూరు

దళిత బహుజనులు ఎవరి ప్రయోజనాల కోసమో తమ జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టవద్దని టీపీసీసీఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూమన హక్కులను మనమే తాకట్టు పెట్టి మన జాతికి అన్యాయం చేయవద్దని కోరారు. జర్నలిస్టులపై దాడులు చేయడం సమాజ శ్రేయస్సుకు మంచి పరిణామం కాదని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై 'భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదంటూ మున్సిపల్ చైర్మన్ భర్తపై వార్తరాశాడన్న కోపంతో మోత్కూరులో నవ తెలంగాణ రిపోర్టర్ అవిశెట్టి యాదగిరి ఇంటిపైకి వెళ్లి దాడి చేయడం, కుటుంబ సభ్యుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళిత జాతిని అడ్డం పెట్టుకుంటున్నారని, అలాంటి వారి చేతిలో చిక్కి మోసపోవద్దని కోరారు. దళిత బంధు లాంటి పథకాలను టీఆర్ఎస్ నాయకులు అడ్డం పెట్టుకుని ఇలాంటి దాడులకు ఉసిగొల్పి రాజకీయ వబ్బం గడుపుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త, కౌన్సిలర్ల మధ్య నెలకొన్న విభేదాలనురాజకీయ కోణంలో వార్త రాస్తే తప్పేముందని, ఏమైన అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్యయుతంగాఖండించాలని, లేనిపక్షంలో చట్టపరంగా లీగల్ గా చర్యలు తీసుకోవాలి తప్ప దళిత జాతిని అడ్డం పెట్టుకుని రిపోర్టర్లపై దాడులకు పురమాయించి దళిత బహుజనుల మధ్య చిచ్చు పెట్టే కుట్ర అన్నారు. దళిత బహుజనులు మేల్కొని తమ హక్కుల కోసం, జాతి ఆత్మగౌరవం కోసం పాటుపడాలని, తమ ఆత్మగౌరవాన్నితాకట్టు పెట్టేలా ఉండవద్దని కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నవ తెలంగాణ -రామన్నపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకూ జరిగిన లబ్ది గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు.ప్రస్తుతం ఉన్న జిల్లా, మండల కమిటీలు రద్దు అయ్యాయని, నూతన కమిటీలు, అతి త్వరలో నియమకులు చేపడుతామనితెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి సుంకనబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపిటిసి సాల్వెరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరోద్దీన్, నాయకులు బట్టె కృష్ణమూర్తి, మహేశ్వరం అశోక్, తాటిపాముల శేఖర్, సంగిశెట్టి సాయిబాబా, అయ్యాడపు నర్సిరెడ్డి, లక్ష్మీనర్సు, ఎండి ఎజాస్, గురుకు శివ, ఎండి మహబూబ్ అలీ, బొడ్డు శంకరయ్య, నోముల లింగస్వామి, జానీ, ఇంతియాస్, బిక్షం, నంగునూరి యాదయ్య, కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## భాషా ఉపాధ్యాయులకు, పీఈటీలకు న్యాయం చేయాలి

**నవతెలంగాణ-దేవరకొండ**

రాష్ట్ర పండిత ఐక్య వేదిక పిలుపుమేరకు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో భాషా ఉపాధ్యాయులకు, పీఈటీలకు పదోన్నతులలో జరుగుతున్న అన్యాయానికి పండిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అప్‌గ్రిడేషన్‌పై సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి జీవో జారీ చేయించినప్పటికీ కొంతమంది అడ్డుకొని పండితులకు అన్యాయం చేస్తున్నారని పండిత ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మధు అన్నారు. భాషా పండిత ఉపాధ్యాయులు 9, 10 తరగతులకు బోధన చేయకుండా ఫిబ్రవరి 1 నుండి అమలు చేస్తున్న తరుణంలో జిల్లా నాయకత్వం ప్రతి పాఠశాలను తిరుగుతూ పండిట్లను మనోధైర్యం కల్పిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. పండిట్స్‌కు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని ప్రభుత్వ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లెకల రామిరెడ్డి, సీ. సునీల్, నామని మోహన్‌బాబు, బొడ్డుపల్లి వెంకట్, సత్యనారాయణ, నరసింహ, శ్రీనివాసు, ఉమాబాయి, రసీదు, రావిరాల శ్రీను, నక్క కొండయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా దర్గా ఉత్సవాలు

**నవతెలంగాణ-దేవరకొండ**

ఆదాం షా వలి దర్గా ఉరుసు ఉత్సవాలు కుల, మతాలకు అతీతంగా దర్శించుకుంటారని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నేనెవతు బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇద్దంపల్లి గ్రామంలో పాతీయాలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దర్గాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల నుండి దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల గిరి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీలత రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిల్లి వెంకటయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, ఎస్‌కే.అజీమ్, హైమద్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

**జోడో యాత్రలో దేవరకొండ ప్రాంత సర్పంచ్**

**నవతెలంగాణ-దేవరకొండ**



దేశ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని దేవరకొండ మండలం తాటి కోల్ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐసీసీ కీలక నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత జోడోయాత్రలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకురాలు, దేవరకొండ మండలం తాటి కోల్ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ చివరి వరకు రాహుల్ గాంధీ వెంట నడిచారు. 14 రాష్ట్రాల గుండా 75 జిల్లాలో 150 రోజులుగా 3659 కిలోమీటర్లు రాహుల్ గాంధీ వెంట ముందుకు సాగారు. దేశానికి నెహ్రూ, ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ అందించిన సేవలను భారతీయులకు వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే జోడో యాత్రలో ఆమె పాల్గొన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ ప్రజలను అప్రమత్తం చేశారు. మొదటినుంచి చివరకు వరకు అలసట లేకుండా హుషారుగా ఉత్తేజంతో పాదయాత్రలో ముందుకు సాగారు. దేశ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలను చైతన్ చేయడంలో తమ వంతు బాధ్యతగా పాదయాత్రలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వస్తే ప్రజలకు అందించి విధివిధానాలు వివరిస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఆయన వెంట నడవడం కాంగ్రెస్ కార్యకర్తగా గర్వంగా ఉందన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**నవతెలంగాణ-దేవరకొండ**



అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు నియామక పత్రాలను అందజేశారు. గర్భిణీలు, బాలింతలు, శిశువులకు సరైన పోషకాహారం ఇచ్చి, పోషకాహారం లోపాన్ని, సంపూర్ణంగా నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వల్లపు రెడ్డి, నరసింహ, పరమేష్, ఐసీడీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-డిండి**

డిండి మండల కేంద్రంలోని 1వ వార్డులో ఎస్‌డీఎఫ్, ఎమ్మెల్యే నిధులు 10 లక్షలతో చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీగిరామోని శ్రీనివాసులు, నాయకులు పోలం ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు మేకల కాశన్న, గ్రామ ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు కలీం, మండల సహాయ కార్యదర్శి బలుముల తిరుపతయ్య, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గుర్రం సురేష్, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు రషీద్, నాయకులు మూడవత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్‌ను తిరస్కరించండి

- బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన భూటకమే
- నిరుద్యోగ యువతతో బీజేపీని గద్దె దించుతాం
- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**




మోడీ ప్రభుత్వ చివరి పూర్తి బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని, బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన పూర్తి భూటకమే అన్ని నిరుద్యోగ యువత మోడీని గద్దె దించుతారని డీవైఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ హెచ్చరించారు. శుక్రవారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు, యువతకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్‌ను దేశ యువత మొత్తం బహిష్కరించాలని కోరారు. ఆర్థికశాఖ మంత్రి చేసిన ప్రసంగం మొత్తంలో దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చాలా తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడినట్టు మనకు కనిపిస్తుందని చెప్పారు. ఈ సమస్యలలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం అనేకం ఉన్నాయి. మొత్తం బడ్జెట్ ప్రసంగంలో నిరుద్యోగం అనే పదాన్ని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని దేశంలోని యువత డిమాండ్ చేస్తున్న తరుణంలో ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదలను మరింత పేదలుగా మార్చే మోడీ ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలని యువతకు పిలుపునిచారు. బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని, క్రీడల అభివృద్ధికి, స్కిల్ డెవలప్మెంట్‌కి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమలో డీవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పతని శీను, జిల్లా ఉపాధ్యక్షులు బాబునాయక్, వినోద్, మిర్యాలగూడ మండల అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పల్లాభిక్షం, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల మధ్యలో మెలిగిన నాయకుడు మందడి నరసింహారెడ్డి

**సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**నవతెలంగాణ-చండూర్**

అనునిత్యం పేద ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ గుండెపోటుతో అకాల మరణం చెందిన మందడి నరసింహారెడ్డి మరణం అత్యంత బాధాకరమైన విషయమని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం సీపీఐ చండూరు మండలం కార్యవర్గ సమావేశం బంగారుగడ్డలోని మాజీ జెడ్పీటీసీ మాధగోని విజయలక్ష్మి ఇంట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ నికి మందడి నరసింహారెడ్డి లేని లోటు తీర్చలేనిదని ఆయన సేవలను కొనియాడారు. చండూరు మండల కేంద్రంలో అమరుడు నరసింహారెడ్డి స్మారక స్తూపాన్ని పార్టీ నిర్మిస్తుందని తెలిపారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి ,పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, సిహెచ్. ఉషయ్య జెల్లా శ్రీను పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో తెలంగాణ చీకట్లను తొలగిస్తున్న కేసీఆర్

**నవ తెలంగాణ-చండూర్**

కంటి వెలుగుతో తెలంగాణ చీకట్లను సీఎం కేసీఆర్ తొలగిస్తున్నారని ఎంపీటీసీ గొరిగే సత్తయ్య అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండలం శేరిగూడెంలో గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి-వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పంకర్ల పద్మ నరసింహతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంకెర్ల శంకరమ్మ, వెంకటేష్, డాక్టర్ సాయి ప్రకాష్, డిసిఓ సుమంత్ చారి, పియమ్ఓ జి, అనిత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి**

**నవతెలంగాణ-నల్లగొండ**

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం అని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 5వ వార్డు మహిళా ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పున్న గణేష్‌తో ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపును మెరుగు పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన బెటాలియన్ కమాండెంట్

**నవతెలంగాణ-నల్లగొండ**



నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కే.అపూర్వరావును శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బెటాలియన్ కమాండెడ్ ఎన్‌వీ.సాంబయ్య, అదనపు కమాండెడ్ బీ.రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, వారు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ కమాండెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**



మండలంలోని అవంతిపురం గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 628లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుముల కొండలు కోరారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అసైన్మెంట్ చేసి ఆక్రమణలకు సహకరిస్తున్నారన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా బోర్డులు పెట్టి హద్దు రాళ్ల పాతించాలని కోరారు.



## జాతర పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

**నవతెలంగాణ-నల్లగొండ**

నల్లగొండ పట్టణ పరిధిలోని మర్రిగూడ బైపాస్ వద్ద యాదవుల కుల దైవం లింగమంతుల స్వామి జాతరకు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, స్థానిక కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడారి యాదయ్య, దొండ ముతేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్నాక్స్ అందజేత

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆర్థిక సాయంతో మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సాయంత్రం స్టడీ అవర్‌లో ప్రతిరోజు స్నాక్స్ అందజేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి తెలిపారు. శుక్రవారం ఎంపీపీ అందజేసిన స్నాక్స్‌ను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అంజయ్య, సైదులు, ఉపాధ్యాయులు వెంకట్, రామలింగయ్య, ఆంజనేయులు, తదితరులున్నారు.

## చందంపేట మండల పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగుతా

**నవతెలంగాణ-చందంపేట**

చందంపేట మండల పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగుతా అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....మండల పార్టీ కార్యకర్తల కోరిక మేరకు పార్టీ అధ్యక్ష పదవిలో ఉంటానన్నారు. జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయకత్వంలో పని చేస్తా అని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లా రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు బొల్లు రామకృష్ణ, మాధవరం శంకర్ రావు,కొండల్ రెడ్డి,జక్కుల మున్నయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బాలికలకు కరాటే శిక్షణ

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి బాలికలకు గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ నరేష్, నరహరి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి భిక్షపతి ఆదేశాల మేరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో బాలికలపై జరుగుతున్న అగయిత్యాలను దృష్టిలో ఉంచుకొని వారు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలకు కరాటే ఎంతో అవసరమని, తమ స్కూల్లో బాలికలకు శిక్షణ ఇప్పిస్తున్నామని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సుదర్శన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**నవతెలంగాణ-నల్లగొండ**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్.షర్మిల ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేస్తున్న తరుణంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వైఎస్సార్టీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతం వేణు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రస్థానం పేరుతో పాదయాత్ర ప్రారంభించి కర్షకులు కార్మికులు రైతులు విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలు తెలుసుకుంటున్న వైయస్ షర్మిలకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి అవాకులు చివాకులు మాట్లాడవద్దని పేర్కొన్నారు.

## ప్రభుత్వ చొరవతో మంచి కంటి యాదగిరి కళాశాలను కొనసాగించాలి

**నవతెలంగాణ-చండూర్**

మండలంలోని బోడంపర్తి గ్రామంలో మంచి కంటి యాదగిరి జూనియర్ కళాశాలకు, ట్రస్ట్‌కు ఆర్థిక కార్యక్రమాలు నిలిచిపోవడం వలన ఉచిత విద్యను కొనసాగించడానికి ప్రభుత్వం వెంటనే చొరవచూపాలని పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ ఇబ్బందిపడి కళాశాలను తీసివేసే ఆలోచన చేస్తున్నారని, ప్రభుత్వం చొరవచూపి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు. మునుగోడు, చండూరు మండలాల వందలాది మంది విద్యార్థులు చదువు నష్టపోయే పరిస్థితి దాపురించిందని తక్షణమే ఈ కళాశాలలో ప్రభుత్వం స్వాధీన పరుచుకుని పేద విద్యార్థులకు భరోసా కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మంచికంటి జూనియర్ కళాశాల పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి జడిగల కళమ్మ బొమ్మల శంకరయ్య, కట్ట వెంకన్న, నెల్లూరు సోమ నరసింహ చారి, గోవర్ధన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి, కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

**నవతెలంగాణ-నల్లగొండ**

నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం కే.అపూర్వ రావు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్ బీఎస్.జగ్జీవన్ కుమార్‌ని కోర్టు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఉన్న మహిళల భద్రతా కోసం ఏర్పాటు చేసిన భరోసా, షీ టీమ్ భవనాన్ని పరిశీలించి పని తీరుపై సమీక్ష నిర్వహించి మహిళల భద్రతకు తీసుకోవలసిన చర్యలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇంచార్జి సీఐ రాజశేఖర్‌గౌడ్, భరోసా కోఆర్డినేటర్ నళిని, ఏఎస్ఐ ఆబేద, సిబ్బంది పాల్గొన్నారు.

## కంపె మల్లయ్యకు సంతాపం

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల మాజీ సర్పంచ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ చిట్యాల మండల గౌరవ అధ్యక్షులు కంపె మల్లయ్య(91) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ మెంబర్ పామనుగుల్ల అచ్చాలు సంతాపం తెలిపారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి శుక్రవారం వెళ్లి మల్లయ్య మృతదేహం పై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య గ్రామ సర్పంచ్‌గా, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చిట్యాల మండల నాయకులుగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూనె వెంకట్ స్వామి, చికిలమెట్ల అశోక్, శేపూరి యాదయ్య, పజ్జూరి అజయ్ రెడ్డి, భిక్షపతి, చంద్రమౌళి పాల్గొన్నారు.

### మల్లయ్య అంత్యక్రియల్లో దైదా రవీందర్

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియకులు గ్రామ మాజీ సర్పంచ్ కంప మల్లయ్య కురుమ శుక్రవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీకి వారు సేవలు చిరస్మరణీయం అని స్వయంగా పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. వారి వెంట పోకల దేవదాసుకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు , జోగు చంద్రమౌళి , షేక్ సలీం , బిక్షం , వినయ్ వర్మ , నల్లబెల్లి హరికుమార్, యం.డి యూసుఫ్ , వంటెపాక సతీష్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ప్రత్యేక పూజలు

**చివ్వేంల** : దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర పురస్కరించుకుని ఎస్పీ రాజేంద్రప్రసాద్ శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ తరపున దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనవెంట డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్ రెడ్డి,సిఐ సోమనారాయణ సింగ్ ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐ లు రాజశేఖర్, నాగార్జున, రామలింగారెడ్డి ఆంజనేయులు, పి ఎస్ డి ప్రసాద్, రాజేష్, నరసింహ, గౌరీ నాయుడు, ఆర్ ఐ లు శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఎస్సై విష్ణుమూర్తి ,మధు ఉన్నారు.

# భూమి మరియమ్మకు అమ్మి.. కూతురుకేమో పట్టా చేశాడు..




- గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న ఘరానా మోసాలు...
- న్యాయం కోసం వృద్ధాప్య వయసులో కోర్టు చుట్టూ తిరుగుతున్న బాధితురాలు..
- భూమి అమ్మిన మరియమ్మకు ఒర్జినల్ పాస్ బుక్ ఇచ్చి ట్రూ కాపీ పుట్టించి బిడ్డకు పట్టా చేసిన వైనం..

**నవతెలంగాణ-మునుగోడు**

ప్రస్తుత సమాజంలో భూములకు విపరీతమైన డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ప్రజలలో కూడా రోజురోజుకు మోసాల తీరు కూడా విపరీతంగా పెరిగిపోతుంది. అవసరాల కోసం భూమిని అమ్ముకున్న అమ్మకదారులు కొనుగోలు చేసుకున్న వారి మీద కుర్చుని కోరలు విప్పిన వైనం మునుగోడు మండలంలోని చెల్మెడ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు గోరంట్ల మరియమ్మ శుక్రవారం నవతెలంగాణకు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చోల్లేడు గ్రామంలో వంగూరి సత్తయ్య అదే గ్రామంలోని సర్వేనెంబర్ 85 ఆ 2 లో తమకు ఉన్న ఒక ఎకరం 24 గుంటల భూమిలో మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మ గూడానికి చెందిన గోరంట్ల మరియమ్మకు ఎకరం భూమిని అమ్మేందుకు 30 లక్షలకు బేరం కుదుర్చుకుని 25 లక్షల నగదును సత్తయ్యకు ముట్ట చెప్పారు. 45 రోజులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అగ్రిమెంట్ రాసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ధరణి పాస్ బుక్‌ను భూమిని కొనుగోలు చేసిన మరియమ్మకు ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సిద్ధమైన మరియమ్మ భూమి అమ్మిన సత్తయ్య వద్దకు వెళ్లగా అగ్రిమెంటు రాసుకున్న 45 రోజులలోపే భూమి అమ్మిన సత్తయ్య తమ పాస్ బుక్ పోయిందని ట్రూ కాపీ పుట్టించి బిడ్డ సంధ్యకు గిఫ్ట్ డిడి కింద రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుసుకున్న మరియమ్మ తల పట్టుకునే అంత పని అయింది. తహసీల్దార్‌ను ఆశ్రయించిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయస్థానంను ఆశ్రయించారు. 25 లక్షలు పెట్టి భూమిని కొనుగోలు చేసి ఈ వృద్ధ వయసులో కోర్టు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని, దయచేసి ధరణిలో ఉన్న తప్పిదాలను సరిచేసి నాకు న్యాయం చేయండని ఆమె కోరారు.

## ఇసుక అక్రమ రవాణాను నిలుపుదల చేయాలని రాస్తారోకో

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో మూసి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రైతులు ఎడ్ల బండ్లతో నార్కట్ పల్లి బిమోత్కూర్ రహదారిపై రాస్తారోకో చేశారు. ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఇసుక అక్రమంగా తరలించి వచ్చిన డబ్బులతో ఆ గ్రామంలో యువత మద్యానికి బానిసై చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఆందోళన చేస్తున్న స్థలానికి ఆ గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి చేరుకొని అక్రమ ఇసుక రవాణాను ఆపే విధంగా చర్యలు రైతులకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

## లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నకిరేకల్**

కట్టంగూర్ మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన చౌగొని శంకర్ లివర్ ఇన్ఫెక్షన్‌తో నకిరేకల్ పట్టణంలోని శ్రీ వేద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి సీరియస్ గా ఉండటంతో వెంటనే హైదరాబాద్కు తరలించాలని డాక్టర్లు చెప్పడం వల్ల విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 11,111 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన వీరేశం

**నవతెలంగాణ-నకిరేకల్**

మండలంలోని నోముల గ్రామంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన మూసుకు సత్తెమ్మ, ఎరకలి రాములు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎరకలి అంజయ్య, దొడ్డ సత్తయ్య, ఫర్లకోటి జమాల్ లను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బాదిని వెంకటరమణ, నాయకులు కుంచం సోమయ్య, కాంబ్లే శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ప్రజలపై భారాలు మోపుతున్న పాలకులు

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అశాస్త్రీయమైన పరిపాలన వలన ప్రజలపై అన్ని రకాల పన్నుల భారాలు మోపుతున్నాయని ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అన్నారు. శుక్రవారం స్థానికంగా నిరసన తెలిపి డీఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య , నాయకులు కాశి, కిరణ్, జ్యోతి, రవి, సందీప్, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు**

**నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం మండలకేంద్రం లో జరిగిన శక్తి కేంద్ర ఇంఛార్జి ల మండల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉండగా ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పందిరి రామ్ రెడ్డి, కాప రవి, సంధ్యాల సైదులు, వాటి కరుణాకర్ రెడ్డి దండా వెంకటరెడ్డి, పందిరి మాధవరెడ్డి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**నవతెలంగాణ-నార్కట్ పల్లి**

మండల పరిధిలోని తొండలవాయి గ్రామంలో ఎంపీపీ నిధులతో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి వ్యక్తిగత సహాయకులు బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా బి ఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి కొండయ్య మాజీ సర్పంచ్ కుశల్ రెడ్డి ఉపసర్పంచ్ చింత సుధాకర్ వార్డ్ నెంబర్లు అల్లి రామచంద్రన్ లెనిన్ దాసరి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం అంజయ్య కో ఆప్షన్ నెంబర్ చింత సైదులు బెల్లి స్టాలిన్ చింత విక్రం చింత మహేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతా రామచంద్రస్వామి గట్టు వద్ద ఏర్పాట్ల పరిశీలన

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవాలయం గట్టు వద్ద ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చిట్యాల అమర్నాథరెడ్డి, బెల్లంకొండ అమర్ శుక్రవారం పరిశీలించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈనెల 5వ తేదీ ఆదివారం గట్టు వద్ద జాతరను వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతర వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ గూండా పని కుమారి, జక్కుల శంబయ్య, మీసాల కిరణ్, సోమగాని ప్రదీప్, శీలం సైదులు, కోలపూడి చంటి, నరసింహారావు, ఎం.సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరణ

**నవ తెలంగాణ-సూర్యాపేట**

యాదవ జాగృతి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి వారి పెద్దగట్టు (గొల్ల గట్టు) జాతర పోస్టర్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ శుక్రవారం స్థానిక వజ్ర రైస్ మిల్లులో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యాదవ జాగృతి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు దయా యాదవ్,యాదవ జాగృతి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు లింగరాజు యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉప్పుల నాగమల్లు యాదవ్, తుంగతుర్తి మండల అధ్యక్షులు గుండాల మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.